# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్ 08.06.2025 | 24 క్యారెట్లు 92,215.00 | కిలో వెండి 1,07,887.00 | 36 °C | సంపుటి:3 | సంచిక:219

www.vishalabharati.com




# ఆర్థిక పతనంపై రియాల్టీ ప్రభావం

- రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ప్రతికూలమైన సిటీ రియాల్టీ
- తగ్గిన అమ్మకాలతో ఆర్థిక మూలాలు ఛిన్నాభిన్నం
- దారుణమైన సంక్షోభంతో మసకబారుతున్న రియల్ కలలు

3 లో

# బీజేపీది...మ్యాచ్ ఫిక్సింగ్ వ్యూహం

- 2024 మహారాష్ట్ర ఎన్నికలల్లో ఇదే ఫిలాసఫీ
- ఇప్పుడు బీహార్‌లోనూ మ్యాచ్ ఫిక్సింగ్ పునరావృతం
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

మహారాష్ట్రలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. 2024 మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అసాధారణ విజయం సాధించేందుకు 'మ్యాచ్ ఫిక్సింగ్' వ్యూహాన్ని బీజేపీ అనుసరించిందని ఆరోపించారు. బీహార్‌లోనూ మ్యాచ్

..మిగతా 2 లో

# దేశ అభివృద్ధిని రాహుల్ సహించలేకపోతున్నారు



- దేశం మేలు కోరే ప్రతిపక్ష నాయకుడు కావాలి
- ప్రతిపక్ష పార్టీ నేత వ్యవహారశైలి ఆయనకు తెలీదు
- ప్రధాని నరేంద్ర మోదీ జి-7 సదస్సుకు ఆహ్వానం
- రాహుల్‌పై కిషన్ రెడ్డి ఫైర్

..మిగతా 2 లో



# కాళేశ్వరం తెలంగాణకు జీవధార

- కాళేశ్వరం వల్లనే యాసంగిలోనూ పంటలు
- కాళేశ్వరంతో 17 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు
- 30 లక్షల ఆయకట్టును స్థిరీకరించాం
- 2 పిల్లర్లు కుంగుతే ప్రాజెక్టు అంత కుంగినట్లు అసత్య ప్రచారం
- భూముల ధరలు పెరగడం, పరిహారం పెంపు
- ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.80 నుంచి రూ.94 వేల కోట్లకు పెరిగింది
- కమిషన్ నోటీసులు, ప్రాజెక్టులపై విపక్షాల విమర్శల వేళ
- తెలంగాణ భవన్‌లో కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- మాజీ మంత్రి హరీశ్ రావు

*కాళేశ్వరం లేకుండా యాసంగిలో పంటలు పండాయని ప్రభుత్వం అసత్య ప్రచారం చేస్తోందని మాజీ మంత్రి హరీశ్ మండిపడ్డారు. తెలంగాణ భవన్లో కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన ఆయన, కాళేశ్వరం వల్లనే యాసంగిలోనూ పంటలు పండాయని ఉద్ఘాటించారు. మొత్తంగా కాళేశ్వరం ద్వారా 20 లక్షలకు పైగా ఎకరాలకు నీరందించామన్న హరీశ్‌రావు, ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీలో 2 పిల్లర్లు మాత్రమే కుంగాయన్నారు. అంతమాత్రాన మొత్తం ప్రాజెక్టు కూలినట్లు చెప్తూ అసత్య ప్రచారం చేస్తున్నారని ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.*

విశాలభారతి, స్టేట్ బ్యూరో :

కాళేశ్వరం కమిషన్ నోటీసులు, ప్రాజెక్టులపై విపక్షాల విమర్శల వేళ నీటి పారుదల శాఖ మాజీ మంత్రి హరీశ్‌రావు తెలంగాణ భవన్‌లో కాళేశ్వరం ప్రాజెక్టుపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కాళేశ్వరంతో 17 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు తేవటంతో పాటు 30 లక్షల ఆయకట్టును స్థిరీకరించామని పేర్కొన్నారు. కాళేశ్వరం తెలంగాణకు జీవధార అని పేర్కొన్న ఆయన, కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణలో గోదావరి 312 కి.మీ మేర సజీవంగా ఉండేలా చేశామన్నారు. కాళేశ్వరం అంటే మూడు బ్యారేజీలు మాత్రమే కాదన్న హరీశ్ రావు, ఈ ప్రాజెక్టు ద్వారా 240 టీఎంసీల నీటి

..మిగతా 2 లో



## సోనియా గాంధీకి అస్వస్థత

2 లో

- వైద్య పరీక్షల కోసం సిమ్లా ఆసుపత్రికి సోనియా గాంధీ



## నేడే చేప ప్రసాదం పంపిణీ

2 లో

- 14 డిపోల నుంచి ఆర్టీసి స్పెషల్ బస్సులు
- చేప ప్రసాదం పంపిణీ కోసం లక్ష చేప పిల్లలు సిద్ధం
- ఉదయం 9 గంటలకు ప్రారంభం
- ఈసారి 42 క్యూ లైన్లను ఏర్పాటు

## కమిషన్‌కు ఈటల అసత్యాల వాంగ్మూలం

- కమిషన్ అడిగిన ప్రశ్నలకు ఈటల పొంతనలేని సమాధానాలు
- కాళేశ్వరం ఎప్పుడూ కేబినెట్ ముందుకు రాలేదు
- పరిపాలన అనుమతులతోనే వచ్చింది
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

2 లో





## బీజాపూర్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్

- ఐదుగురు మావోయిస్టులు మృతి
- అందులో ఇద్దరూ మహిళలు
- వరుసగా మూడో రోజు ఎన్కౌంటర్

2 లో



## విపత్తు నిర్వహణతో ప్రమాదాలు తగ్గాయి

- ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను బలోపేతం చేయాలి
- మౌలిక సదుపాయాలు నిర్మాణానికి 5 కీలకమైన ప్రాధాన్యతలు
- ప్రధాని నరేంద్ర మోదీ

2 లో

# నేడు క్యాబినెట్ విస్తరణ?



- ఏడాదిన్నరకు మోక్షం
- మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్
- సామాజిక వర్గాల వారిగా ప్రియార్టీ
- ఒక బిసి, ఎస్సి, ఎస్టీ లకు ఛాన్స్
- కవ్వంపల్లి సత్యనారాయణ (మాదిగ)
- వాకిటి శ్రీహరిని ( ముదిరాజ్ )
- గడ్డం వివేక్‌ను (మాల)



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

గత కొన్ని నెలలుగా తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై కొనసాగుతున్న ఊహాగానాలకు తెరపడింది. ఎట్టకేలకు మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆదివారం తెలంగాణ కేబినెట్ విస్తరణ జరుగనుంది. మంత్రివర్గంలో కొత్తగా ముగ్గురికి చోటు దక్కనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఇప్పటి వరకు 12 మంది కేబినెట్ లో మంత్రులుగా ఉన్నారు. మరో ఆరు స్థానాలను

..మిగతా 4 లో

## కాళేశ్వరంపై కాంగ్రెస్, బీజేపీ నేతలు దుష్ప్రచారం

- ప్రాజెక్టుపై కాంగ్రెస్, బీజేపీ నేతల విమర్శలు
- నీళ్లు, నిధులు, నియామకాల కోసం తెలంగాణ ఉద్యమం చేశాం
- నీళ్ల విషయంలో దశాబ్దాలుగా తెలంగాణకు అన్యాయం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,కేటీఆర్



4 లో

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

ఆదివారం,
08.06.02025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## విరాట్ కోహ్లీపై పోలీసులకు ఫిర్యాదు

విశాలభారతి, స్టేట్ బ్యూరో: ఆర్‌సీబీ విజయోత్సవ కార్యక్రమం సందర్భంగా బెంగళూరులో బుధవారం జరిగిన తొక్కిసలాట ఘటనతో స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ చిక్కుల్లో పడ్డారు. ఈ ఘటనకు బాధ్యుడిని చేస్తూ కోహ్లీపై కేసు నమోదు చేయాలని పోలీసులకు ఫిర్యాదులు వస్తున్నాయి. శివమొగ్గ జిల్లాకు చెందిన హెచ్‌ఎమ్ వెంకటేశ్ అనే వ్యక్తి కబ్బన్ పోలీసు స్టేషన్ లో కోహ్లీపై ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై ఇప్పటికే రిజిస్టరైన కేసులో భాగంగా ఈ ఫిర్యాదును పరిగణనలోకి తీసుకుంటామని పోలీసులు తెలిపారు. ఐపీఎల్ 2025లో ఆర్‌సీబీ జట్టు విజయం సాధించిన విషయం తెలిసిందే. దాదాపు 18 ఏండ్ల నిరీక్షణ తర్వాత ఐపీఎల్ కప్పను ముద్దాడింది. ఈ సందర్భంగా బుధవారం బెంగళూరులో ఆర్‌సీబీ విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో తొక్కిసలాట జరిగింది. ఈ దుర్ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోగా.. 47 మందికిపైగా గాయపడ్డారు.ఇప్పటికే ఈ ఘటనపై ఆర్‌సీబీ, కర్ణాకట క్రికెట్ సంఘం, ఈవెంట్ మేనేజర్లపై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. మరోవైపు ఘటన నేపథ్యంలో ఆర్‌సీబీ జట్టు స్టార్ ఆటగాడైన విరాట్ కోహ్లీ (Virat Kohli) పేరు సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది. తొక్కిసలాటకు బాధ్యుడిగా కోహ్లీని అరెస్ట్ చేయాలని సోషల్ మీడియాలో నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు #ArrestKohliని నెటిజన్లు విపరీతంగా ట్రెండ్ చేస్తున్నారు. పుష్ప-2 స్క్రీనింగ్ సందర్భంగా హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనలో ఓ మహిళ ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. థియేటర్‌కు టాలీవుడ్ స్టార్ అల్లు అర్జున్ రావడంతోనే తొక్కిసలాట జరిగిందని, పోలీసులు వద్దని వారించినా ఆయన కారులో పరేడ్ నిర్వహించారని ఆరోపిస్తూ ఆ హీరోను అరెస్ట్ చేశారు.

# బీజేపీది...మ్యాచ్ ఫిక్సింగ్ వ్యూహం

తరువాయి భాగం



ఫిక్సింగ్ పునరావృతం కానుందని అన్నారు. 'ఎన్నికల్లో అక్రమాలు ఎలా? 2024 మహా రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ప్రజాస్వామ్యం రిగ్గింగ్‌కు ఒక ఉదాహరణ. ఐదు అంచెలలో ఇది జరుగుతుంది. ఎన్నికల కమిషన్ నియామకంలో ప్యానల్ రిగ్గింగ్, ఎన్నికల జాబితాలో నకిలీ వోట్లు చేర్చడం, ఓటరు ఓటింగ్ శాతాన్ని పెంచడం, గెలుపు అవసరమైన చోట బోగస్ ఓట్లపై దృష్టి పెట్టడం, సాక్ష్యాలను దాచిపెట్టడం అనే ఐదు అంచెల్లో ఇది జరుగుతుంది. రిగ్గింగ్ అనేది మ్యాచ్ ఫిక్సింగ్ లాంటిది. మోసంతో ఆట గెలవడం. అయితే ఇందువల్ల వ్యవస్థలకు నష్టం, ప్రజావిశ్వాసం కోల్పోవడం జరుగుతుంది. ప్రజలంతా ఈ సాక్ష్యాలను గమనించి న్యాయాన్యాయాలను నిర్ధారించాలి. జవాబులు కోరాలి. ఎందుకంటే మహారాష్ట్ర మ్యాచ్ ఫిక్సింగ్ ఆ తరువాత జరిగే బీహార్ ఎన్నికల మందుకు రాబోతోంది. ఏదిఏమైనా బీజేపీ ఓడిపోతుంది' అని రాహుల్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదకగా పోస్టు పెట్టారు. త్వరలో జరగునున్న బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ మ్యాచ్ ఫిక్సింగ్ పునరావృతమయ్యే అవకాశం ఉందని రాహుల్ అన్నారు. మ్యాచ్ ఫిక్సింగ్ ఎన్నికలనేవి ప్రజాస్వామ్యాన్ని విషపూరితం చేస్తాయని అన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ సారథ్యంలోని మహాయుతి కూటమి 288 స్థానాలకుగాను 235 స్థానాలు గెలుచుకుంది. బీజేపీ సొంతంగా 132 సీట్లు గెలుచుకుని మహారాష్ట్రలోనే తొలిసారిగా అత్యధిక స్థానాలు సాధించింది. కాంగ్రెస్, ఉద్ధవ్ థాకరే శివసేన, శరద్ పవార్ ఎన్‌సీపీ (ఎస్పీ)తో కూడిన మహా వికాస్ అఘాడి (ఎంవీఏ) కూటమి కేవలం 50 సీట్లు గెలుచుకుంది. ఈ ఓటమితో థాకరే, పవార్ పార్టీలకు గట్టి దెబ్బ తగలడంతో పాటు తమ పార్టీల పేర్లు, ఎన్నికల గుర్తులను కోల్పోయాయి. మహారాష్ట్ర ఎన్నికల్లో జరిగిన మ్యాచ్ ఫిక్సింగ్ బీహార్‌కు రాబోతోందంటూ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను బీజేపీ తిప్పికొట్టింది. రాహుల్ వ్యాఖ్యలు హుందాగా లేవని, దేశ ప్రజాస్వామిక సంస్థలను బలహీనపరుస్తూ మాట్లాడటం ఆయనకు అలవాటుగా మారిందని ఆ పార్టీ ప్రతినిధి తుహిన్ సిన్హా అన్నారు. రాహుల్ లేవనెత్తిన అంశాలకు ఎన్నికల కమిషన్ అనేక మార్లు వివరణ. ఇచ్చిందని గుర్తు చేశారు.

# కాళేశ్వరం తెలంగాణకు జీవధార



తరువాయి భాగం



వినియోగం జరిగిందన్నారు.ప్రాణహిత చేవేళ్ల ప్రాజెక్టుకు కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగేళ్లలో అనుమతులు కూడా సాధించలేదన్న, హరీశ్‌రావు తమ్మిడిహట్టి వద్ద సరైన నీటి లభ్యత లేకపోవటం, ప్రాజెక్టుకు మహారాష్ట్ర ఒప్పుకోకపోవటం వల్లే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతాన్ని మేడిగడ్డకు మార్చామని తెలిపారు. అంతర్రాష్ట్ర సమస్యలు ఉన్నచోట ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును నాటి కాంగ్రెస్ సర్కారు డిజైన్ చేసిందన్న ఆయన, కాళేశ్వరం ప్రాజెక్టుకు మహారాష్ట్ర అభ్యంతరం చెప్పకుండా చర్చలు జరిపినట్లు వెల్లడించారు. భూముల ధరలు పెరగడం, పరిహారం పెంపు వల్లే కాళేశ్వరం ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.80 వేల కోట్ల నుంచి రూ.94 వేల కోట్లకు పెరిగిందని హరీశ్‌రావు వివరించారు.

ప్రతిపక్షాలు కక్షపూరితంగానే మాపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నాయి. అన్ని అనుమతులతోనే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించాం. రూ.లక్ష కోట్ల అవినీతి జరిగిందని కాంగ్రెస్ అసత్య ప్రచారం చేస్తోంది. ఇప్పుడు దుష్ప్రచారం చేస్తున్న ప్రతిపక్ష నాయకులే తెలంగాణ నీళ్ల కష్టాలు కాళేశ్వరం ద్వారానే తీరాయని గతంలో కొనియాడారు. కాళేశ్వరం కమిషన్ ముందుకు వెళ్తాం. అన్ని విషయాలు చెప్పి కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని తిప్పికొడతాం. హరీశ్రావు, మాజీ మంత్రి

మేడిగడ్డలో 2 పిల్లర్లు మాత్రమే కుంగాయన్న హరీశ్‌రావు, ఒక బ్యారేజీలో 2 పిల్లర్లు కుంగితేనే మొత్తం ప్రాజెక్టు కూలినట్లు చెప్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం లేకుండా పంటలు పండాయని కాంగ్రెస్ అసత్య ప్రచారం చేస్తోందన్న మాజీ మంత్రి, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా వేలాది చెరువులు నింపాచ్చని అన్నారు. కాళేశ్వరం వల్లనే యాసంగిలోనూ పంటలు పండాయని స్పష్టం చేశారు.

కమిషన్లకు భయపడతామా? : మేడిగడ్డ కుంగిన తర్వాత కూడా భారీ వరద, భూకంపం వచ్చినా బ్యారేజీ చెక్కు చెదరలేదన్న హరీశ్, ఏడో బ్లాకును నిర్మిస్తే మళ్లీ వాడుకోవచ్చని ఎన్డీఎస్ఏనే చెప్పిందని గుర్తు చేశారు. ఎన్డీఎస్ఏ కూడా సీబీఐ, ఈడీలాగా బీజేపీకి జేబు సంస్థలా మారిందన్న ఆయన, పోలవరంలో డయా ఫ్రమ్ వాల్ కొట్టుకుపోతే వెళ్లని ఎన్డీఎస్ఏ రాష్ట్రం అడగకపోయినా మేడిగడ్డకు రెండు రోజుల్లోనే వచ్చిందని గుర్తు చేశారు. అన్ని విషయాలు చెప్పి కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని తిప్పికొడతామన్న హరీశ్‌రావు, ప్రాణత్యాగానికే సిద్ధపడిన వాళ్లం, కమిషన్లకు భయపడతామా? అని అన్నారు.

# దేశ అభివృద్ధిని రాహుల్ సహించలేకపోతున్నారు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:



ప్రధాని నరేంద్ర మోదీ జి7 సదస్సుకు ఆహ్వానించలేదంటూ అవాస్తవాలను కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేసిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. కెనడాలో జరగనున్న జి7 సదస్సుకు ప్రధానికి ఆహ్వానం లేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకుందన్నారు. అయితే కెనడా ప్రధాని మార్క్ జే కార్నీ... నరేంద్ర మోదీకి వ్యక్తిగతంగా ఆహ్వానించిన విషయాన్ని కిషన్ రెడ్డి హైలెట్ చేశారు. భారత్ ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అని.. వస్తువులు తయారీ, పంపిణీలో ఒక ముఖ్యమైన దేశం కాబట్టి జి7 సదస్సులో పాల్గొనడం అవసరం అని కెనడా ప్రధాని పేర్కొన్నట్లు తన ట్వీట్ లో ప్రస్తావించారు. రాహుల్ గాంధీ ప్రధాని మోదీపై ద్వేషంతో వ్యవహరించడమే కాకుండా, దేశ అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్నారని కిషన్ రెడ్డి ఆరోపించారు. ప్రతిపక్ష పార్టీలు ఎలా ప్రవర్తించాలన్న విషయంపై రాహుల్ గాంధీకి స్పష్టత లేక నకిలీ వార్తలను సర్కులేట్ చేస్తున్నారని ఆరోపించారు. ప్రధానమంత్రి మోడీ పట్ల ఆయనకున్న ద్వేషం.. దేశం పట్ల ద్వేషంగా మారిందన్నారు. భారత్ పురోగతి సాధించడం, అభివృద్ధి చెందడాన్ని రాహుల్ సహించలేకపోతున్నారని కిషన్ రెడ్డి ట్వీట్ లో పేర్కొన్నారు. దేశం పలు అంశాల్లో విఫలం అవ్వాలని ఆయన కోరుకుంటున్నట్లు ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అవాస్తవాలు ప్రచారం చేయడంలో మునిగిపోయిందన్నారు కిషన్ రెడ్డి. భారతదేశ ఎన్నికల ప్రక్రియ గురించి.. ఎలక్షన్ కమిషన్ పలు సార్లు క్లారిటీ ఇచ్చినా.. రాహుల్ గాంధీ ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన ప్రభుత్వాలను అణగదొక్కడానికి ప్రయత్నిస్తూ.. అవాస్తవాలకే ప్రాధాన్యం ఇస్తున్నారని కిషన్ రెడ్డి ఫైర్ అయ్యారు. "దేశానికి... అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లే ప్రతిపక్షం, ప్రతిపక్ష నాయకుడు కావాలి" అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# బీజాపూర్ లో మరో భారీ ఎన్‌కౌంటర్

- ఐదుగురు మావోయిస్టులు మృతి
- అందులో ఇద్దరూ మహిళలు
- వరుసగా మూడో రోజు ఎన్కౌంటర్

విశాలభారతి, స్టేట్ బ్యూరో:



ఛత్తీస్‌గఢ్ అడవుల్లో గత కొన్ని రోజులుగా తుపాకుల మోత మోగుతోంది. ఆపరేషన్ కగార్‌లో భాగంగా యాంటీ నక్సల్ ఆపరేషన్ చేపట్టిన భద్రతా దళాలు.. కంటికి కనిపించిన మావోయిస్టులను కాల్చుకుంటూ పోతున్నాయి. ఇప్పటికే పలువురు అగ్ర నేతలు ఎదురు కాల్పుల్లో మృతి చెందిన విషయం తెలిసిందే. తాజాగా శనివారం కూడా ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు మావోయిస్టులు మరణించారు. ఘటనాస్థలిలో రెండు ఏకే 47 రైఫిళ్లు, భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నాలుగు రోజులుగా అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు మరణించారు. బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నారనే సమాచారం మేరకు జిల్లా రిజర్వ్ గార్డ్స్(డీఆర్‌జీ), స్పెషల్ టాస్క్‌ఫోర్స్(ఎస్‌టీఎఫ్) భద్రతా దళాలు గత నాలుగు రోజులుగా సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో గురు, శుక్రవారాల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో సుధాకర్, భాస్కర్ మరణించారు. భాస్కర్‌పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.20 లక్షలు, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం రూ.25 లక్షల రివార్డు ప్రకటించగా, సుధాకర్‌పై రూ.40 లక్ష రివార్డు ఉన్నది.

# విపత్తు నిర్వహణతో ప్రమాదాలు తగ్గాయి

- ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను బలోపేతం చేయాలి
- మౌలిక సదుపాయాలు నిర్మాణానికి 5 కీలకమైన ప్రాధాన్యతలు
- ప్రధాని నరేంద్ర మోదీ

విశాలభారతి, స్టేట్ బ్యూరో:



విపత్తుల నుంచి సంభవించే ప్రమాదాలను తగ్గించడానికి ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ప్రధాని నరేంద్ర మోదీ సూచించారు. విపత్తు నిరోధక మౌలిక సదుపాయాల నిర్మాణానికి 5 కీలకమైన ప్రాధాన్యతలను మోదీ నిర్దేశించారు. నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తి, గ్లోబల్ డిజిటల్ రిపోజిటరీ, వినూత్న ఫైనాన్సింగ్ అవసరమని చెప్పారు. ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, సమన్వయాన్ని బలోపేతం చేయడం మరో కీలకమైన అంశం అని పేర్కొన్నారు. అంతర్జాతీయ విపత్తు నిరోధక మౌలిక సదుపాయాల సమావేశం ICDRI ను ఉద్దేశించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాని మాట్లాడారు. ప్రకృతి వైపరీత్యాలు, వాతావరణం కారణంగా తీరప్రాంతాలు, ద్వీపాలు చాలా ప్రమాదంలో ఉన్నాయని ప్రధాని మోదీ ఆందోళన వ్యక్తంచేశారు. తీర ప్రాంతాలకు స్థితిస్థాపక భవిష్యత్తును రూపొందించడమే ఈ సమావేశం ఇతివృత్తం. తీరప్రాంతాలు, ద్వీపాలు ప్రకృతి వైపరీత్యాలు, వాతావరణ మార్పుల కారణంగా చాలా ప్రమాదంలో ఉన్నాయి. ఇటీవల కాలంలో భారత్, బంగ్లాదేశ్‌లో రెమల్ తుఫానును చూశాం. కరేబియన్‌లో బెరిల్ హరికేన్, ఆగ్నేయాసియాలో టైఫూన్ యాగి, అమెరికాలో హెలీన్ హరికేన్, ఫిలిప్పీన్స్‌లో టైఫూన్ ఒసాగి, ఆఫ్రికాలోని కొన్ని ప్రాంతాలలో చిడో తుపాను చూశాం. ఇలాంటి విపత్తులు ప్రాణాలకు, ఆస్తులకు నష్టం కలిగిస్తాయి. 29 దేశాలకు సునామీ హెచ్చరిక వ్యవస్థను నిర్మించడంలో భారత్ సాయం చేసింది.

# కమిషన్‌కు ఈటల అసత్యాల వాంగ్మూలం

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

బీజేపీ నేత, హైదరాబాద్‌మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ వ్యాఖ్యలను తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తప్పుబట్టారు. కాళేశ్వరం కమిషన్‌కు ఈటల అసత్యాల వాంగ్మూలం ఇచ్చారని మంత్రి తుమ్మల ఆగ్రహించారు. కమిషన్ అడిగిన ప్రశ్నలకు ఈటల పొంతనలేని సమాధానం ఇచ్చారని, ఆయన చెప్పిన సబ్ కమిటీ.. కాళేశ్వరం కోసం వేసింది కాదన్నారు. కాళేశ్వరానికి శాంక్షన్ ఇచ్చిన తర్వాత పెండింగ్ ప్రాజెక్టుల కోసం వేసిన సబ్ కమిటీ అదని తుమ్మల క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు. ప్రాణహిత, దేవాదుల, కాంతలపల్లి, తుపాకులగూడెం పనుల కోసం సబ్ కమిటీ వేశారని బీఆర్ఎస్ పాలనా సమయంలో జరిగిన విషయాల్ని మంత్రి తుమ్మల గుర్తు చేశారు. ఆ సబ్ కమిటీ కాళేశ్వరం బ్యారేజీలపై ఎలాంటి నివేదిక ఇవ్వలేదని.. కాళేశ్వరం నిర్మాణానికి సబ్ కమిటీ ఆమోదం తెలిపిందనడం అబద్ధమని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు కేబినెట్ ఆమోదం పొందలేదని మంత్రి తుమ్మల తేల్చిచెప్పారు. కాళేశ్వరం ఎప్పుడూ కేబినెట్ ముందుకు రాలేదు. పరిపాలన అనుమతులతోనే కాళేశ్వరం అమలులోకి వచ్చింది. ఈటెల రాజేందర్ ప్రజలకు తప్పుడు సమాచారం ఇచ్చారు. కమిషన్ ముందు ఈటలకు అబద్ధాలు ఆడాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది. ఈటల పట్ల గౌరవం ఉంది, కానీ ఆయన ప్రకటన చూసిన తర్వాత కొంత బాధేసింది. నేను స్వయంగా కమిషన్‌కు సబ్ కమిటీ రిపోర్ట్‌ను ఇవ్వాలని అనుకుంటున్నా. కమిషన్ వివాదంలోకి నన్ను ఎందుకు లాగాల్సి వచ్చిందో ఈటలే సమాధానం చెప్పాలి. తుమ్మల కూడా కాళేశ్వరం కోసం సబ్ కమిటీ రిపోర్ట్ పై సంతకం చేశారని ఇచ్చిన వాగ్మూలం బాధాకరం. కాళేశ్వరం అంశం కేబినెట్ ఉమ్మడి నిర్ణయమని చెప్పడం సరికాదు. హరీష్‌రావు అబద్ధాల హరీష్ రావుగా మారిపోయారని' మంత్రి తుమ్మల అన్నారు. కాళేశ్వరం కేబినెట్ ముందుకు వచ్చినట్లు రుజువు చూపించాలని ఈటలను తుమ్మల డిమాండ్ చేశారు. కాగా, తుమ్మల గతంలో బీఆర్ఎస్ పార్టీలో ఉండే వారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీలోకి చేరి ప్రస్తుతం మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

# నేడే చేప ప్రసాదం పంపిణీ

- 14 డిపోల నుంచి ఆర్టిసి స్పెషల్ బస్సులు
- చేప ప్రసాదం పంపిణీ కోసం లక్ష చేప పిల్లలు సిద్ధం - 8వ తేదీ ఉదయం 9 గంటలకు ప్రారంభం
- ఈసారి 42 క్యూ లైన్లను ఏర్పాటు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

మృగశిర కార్తెను పురస్కరించుకుని ఆస్తమా బాధితులకు చేప ప్రసాదం పంపిణీ కోసం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్లో ఏర్పాట్లు చకచకా సాగుతున్నాయి. ఈ నెల 8వ తేదీన ఉదయం 9 గంటలకు చేప ప్రసాదం పంపిణీ ప్రారంభమై, 9న ఉదయం 9 గంటల వరకు కొనసాగనుంది. రద్దీని దృష్టిలో ఉంచుకుని ఈ సారి 42 క్యూలైన్లను ఏర్పాటు చేశారు. పంపిణీ కోసం ఫిషరీస్ శాఖ లక్ష చేప పిల్లలను సిద్ధంగా ఉంచింది. చేప ప్రసాద కార్యక్రమాన్ని స్పీకర్ ప్రసాద్‌రావు ప్రారంభిస్తారని, మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొంటున్నట్లుగా ఫిషరీస్ కార్పొరేషన్ ఛైర్మన్ సాయికుమార్ వివరించారు. బత్తిని కుటుంబసభ్యులైన బత్తిని గౌరీశంకర్ గౌడ్‌తో కలిసి ఏర్పాట్లను సాయికుమార్ శుక్రవారం సాయంత్రం ఆయన పర్యవేక్షించారు. సాయికుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు మంత్రి పొన్నం పర్యవేక్షణలో అన్ని వసతులను కల్పిస్తున్నట్లుగా వెల్లడించారు.

చేప ప్రసాదం పంపిణీ సందర్భంగా ఉబ్బసం (ఆస్తమా) వ్యాధిగ్రస్తులు 2 రోజుల ముందే నాంపల్లికి చేరుకుంటున్నారు. రాజస్థాన్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుంచి పలువురు శుక్రవారమే నగరానికి చేరుకున్నారు. కొంతమంది క్యూలైన్లలో విశ్రాంతి తీసుకుంటున్నారు. మరికొందరు వెలుపల ఎదురు చూస్తున్నారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్కు ఆర్టీసీ 140 స్పెషల్ బస్సులను తిప్పేందుకు ప్రణాళికలు రూపొందించింది. ఇందుకోసం 14 డిపోల నుంచి బస్సులు నడపనుంది. కాచిగూడ, సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, జేబీఎస్, ఎంజీబీఎస్, ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ పాయింట్ల వద్ద రిసెప్షన్ కౌంటర్లను ఏర్పాటు చేయనుంది.

# సోనియా గాంధీకి అస్వస్థత

.విశాల్ భారతి,, స్టేట్ బ్యూరో:



కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ శనివారం స్వల్పంగా అస్వస్థతకు గురయ్యారు. వ్యక్తిగత పర్యటన కోసం హిమాచల్ ప్రదేశ్‌కు వెళ్లిన ఆమెను సిమ్లాలోని ఇందిరా గాంధీ మెడికల్ కాలేజీ (ఐజీఎంసీ) ఆసుపత్రికి తరలించారు. సోనియా గాంధీ ఆరోగ్య పరిస్థితిని ప్రత్యేక వైద్యుల బృందం పర్యవేక్షించింది. చిన్న ఆరోగ్య సమస్యల కారణంగా వైద్య పరీక్షల కోసం ఐజీఎంసీకి ఆమె వచ్చినట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. సోనియా ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందన్నారు. వైద్య పరీక్షల తర్వాత ఆసుపత్రి నుంచి తిరిగి వెళ్లినట్లు చెప్పారు.కాగా, ఐజీఎంసీ వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. హిమాచల్ ప్రదేశ్ ఆరోగ్య మంత్రి ధని రామ్ శాండిల్, ప్రధాన కార్యదర్శి ప్రబోధ్ సక్సేనా ఆసుపత్రికి చేరుకున్నారు. రెండు రోజులు ఉనా పర్యటనలో ఉన్న హిమాచల్ సీఎం సుఖ్వీందర్ సింగ్ సుఖు కూడా తన పర్యటన ముగించుకుని సిమ్లాకు తిరిగి వచ్చారు. మరోవైపు హిమాచల్ ప్రదేశ్‌లోని ఛరాబ్రాలో ప్రియాంక గాంధీ వాద్రాకు వ్యక్తిగత నివాసం ఉన్నది. దీంతో సోనియా గాంధీ విశ్రాంతి కోసం ఇక్కడకు వచ్చినట్లు సమాచారం. ఆదివారం తిరిగి ఢిల్లీ చేరుకోవాల్సి ఉంది. అయితే చిన్న ఆరోగ్య సమస్యలకు వైద్య పరీక్షల కోసం సిమ్లాలోని ఇందిరా గాంధీ మెడికల్ కాలేజీ (ఐజీఎంసీ) ఆసుపత్రికి ఆమె వెళ్లినట్లు తెలుస్తున్నది.

విశాల భారతి Real Talk
రియల్ టాక్
www.vishalabharati.com
epaper:vishalabharati.com
vishalabharathi Telugu Daily




# ఆర్థిక పతనంపై రియాల్టీ ప్రభావం

## రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ప్రతికూలమైన సిటీ రియాల్టీ
## తగ్గిన అమ్మకాలతో ఆర్థిక మూలాలు ఛిన్నాభిన్నం
## దారుణమైన సంక్షోభంతో మసకబారుతున్న రియల్ కలలు



**ఒకప్పుడు వృద్ధికి సూచికగా నిలిచిన రియల్ ఎస్టేట్... ఇప్పుడే ఆర్థిక వ్యవస్థనే ఛిన్నాభిన్నం చేస్తోంది. దారుణమైన మార్కెట్‌తో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతోంది. తగ్గిన అమ్మకాలతో ఆర్థిక మూలాలు దెబ్బతింటున్నాయి. దీంతో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ 2025 నాటికి అత్యంత దారుణంగా మారింది. ఆర్థిక కార్యకలాపాలకు కీలకమైన నగర స్థిరాస్తి రంగం దశాబ్ద కాలంలో ఎన్నడూ లేనంత సంక్షోభాన్ని ఎదుర్కొంటుండగా... ఈ ప్రభావం ప్రత్యక్షంగా, పరోక్షంగా ఐటీ, ఫార్మా హబ్‌గా ఉన్న హైదరాబాద్‌ను భయపెడుతోంది. ఇక ఏడాదిన్నర కాలంగా రాష్ట్రాన్ని పాలిస్తున్న ప్రభుత్వం కూడా తీసుకున్న కొన్ని నిర్ణయాలతో పెట్టుబడిదారులు భయాందోళనల నుంచి బయటపడి, ఇన్వెస్ట్‌మెంట్ చేయాలంటేనే ఒకటికి మూడుసార్లు ఆలోచన చేస్తే గానీ ముందుకు రావడం లేదు.**



**విశాలభారతి, హైదరాబాద్ :**

రియల్ ఎస్టేట్ రంగానికి స్వర్గధామంగా ఉండే హైదరాబాద్ కేంద్రంగా వ్యాపారమే చతికిలపడింది. ఉమ్మడి రాష్ట్రంలో ఐటీ కారిడార్‌లో భూముల కేటాయింపులకే పరిమితమైతే... స్వరాష్ట్ర సాధన తర్వాత ఎకరం వంద కోట్ల రూపాయలకు విక్రయించే స్థాయికి నగర రియల్ ఎస్టేట్ రూపురేఖలు మారిపోయాయి. ఇక కొత్త రాష్ట్రాన్ని అంతర్జాతీయ స్థాయి వ్యాపార కేంద్రంగా తీర్చిదిద్దేందుకు మౌలిక వసతుల విషయంలో ఏమాత్రం రాజీపడకుండా పనులు చేపట్టారు. దీంతో ఆనతికాలంలోనే నగర రూపురేఖలు మారిపోవడంతో... దేశంలోని ఏ మెట్రో నగరానికి దక్కని అరుదైన గౌరవం నగరానికి సొంతమైంది. ఈ క్రమంలో హైదరాబాద్ కేంద్రంగా ఆఫర్డబుల్ నుంచి హైరైజ్ ప్రాజెక్టుల వరకు విస్తృత స్థాయిలో నిర్మించడంతో... అల్ట్రా మోడ్రన్ లగ్జరీ నిర్మాణాలకు హైదరాబాద్ దిక్సూచిలా నిలిచింది.

### తగ్గిన అమ్మకాలు...

హైదరాబాద్‌లో నివాస అమ్మకాలు గణనీయంగా తగ్గాయి. 2025 మొదటి త్రైమాసికంలో 49% వార్షిక (YoY) తగ్గుదలను నమోదు చేసుకుంది. దేశంలోని టాప్ ఏడు నగరాల్లో అత్యధికం, ప్రధాన మెట్రోలలో 93,280 యూనిట్లు మాత్రమే అమ్ముడయ్యాయి. హైదరాబాద్‌లో ఈ భారం ఎక్కువగా ఉంది. ఏప్రిల్ 2025లో ఆస్తి రిజిస్ట్రేషన్లు 12% తగ్గి 6,789 నుంచి 5,974 యూనిట్లకు పడిపోయాయి. ఫిబ్రవరిలో 2024లో 7,135 నుంచి 5,988కి తగ్గాయి. రూ. 1 కోటి కంటే ఎక్కువ ధర కలిగిన ప్రీమియం గృహాల వాటా 51% వాటా కారణంగా లావాదేవీల విలువ పెరిగింది. ఇదీ లగ్జరీ ప్రాజెక్టులకు ఉన్న డిమాండ్‌కు సూచికగా నిలుస్తూ విస్తృత మార్కెట్ పతనాన్ని నియంత్రించగలిగిందని ఇటీవల వెల్లడైన ఓ అధ్యయనం ద్వారా తెలిసింది. ఇందులో దేశంలోని ఏడు మెట్రో నగరాల్లో ఉన్న రియల్ ఎస్టేట్ అమ్మకాలను ప్రతిబింబిస్తుంది. గతేడాది జూలైసెప్టెంబర్ త్రైమాసికం కూడా మార్కెట్ తిరోగమనంలోనే సాగింది. అమ్మకాలు సంవత్సరానికి 42% క్షీణించి 20,658 నుండి 12,082 యూనిట్లకు చేరుకున్నాయి. దీనికి కారణం అధిక సరఫరా, భారీగా పెరిగిన ధరలు, హైడ్రా కూల్చివేతలతో కొనుగోలుదారుల విశ్వాసం దెబ్బతిన్నది. ఇక గచ్చిబౌలి వంటి ప్రాంతాలలో చదరపు అడుగుకు రూ. 10,000-13,000, అలాగే శివార్లలో రూ. 5,000- 6,000 వంటి అధిక ధరలు మిడిల్ ఇన్‌కం వర్గాల కొనుగోలుదారులకు స్థిరాస్థి రంగం దూరమైంది. దీంతో రూ. 80 లక్షలు-1.25 కోటి పెడితే గానీ సొంతింటి కల సాకారం కాదనేంత స్థాయిలో ఇబ్బంది పడుతున్నారు. ఇటీవల వినియోగదారులు ఔటర్ రింగ్ రోడ్ అవతల "రూ. 2 కోట్ల లోపు ఫ్లాట్‌లను కొనుగోలు చేసేవారు లేరు" "ఫ్లాట్ అమ్మకాలు ఆగిపోయాయి" అంటూ సోషల్ మీడియాలో ఎంతో రియల్ వ్యాపారులు గగ్గోలు పెట్టాల్సిన దుస్థితి ఏర్పడింది.

### ఓవర్ సప్లయ్...

హైదరాబాద్ నగరంలో అధిక సరఫరా మార్కెట్‌ను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. 2025 మొదటి త్రైమాసికంలో కొత్త గృహాల ప్రారంభాలు 55% తగ్గి 10,761 యూనిట్లకు చేరుకున్నాయి. వీటిలో 83% హైఎండ్, లగ్జరీ ప్రాజెక్టులే ఉండగా... ఇదీ ఆఫర్డబుల్ సెగ్మెంట్ కొనుగోలుదారులకు సొంతింటి కలను మరింత దూరం చేస్తోంది. 2021 2023 మధ్య డెవలపర్లు సంవత్సరానికి 70,000-90,000 యూనిట్లను మార్కెట్లోకి తీసుకువచ్చేవారు. కానీ ఈ పరిమాణం అధికంగా పెరిగింది. ఇందులో 10,000-14,000 యూనిట్లు కొనుగోలు సామర్థ్యాన్ని మించిపోయే స్థాయికి చేరింది. 2025 మొదటి త్రైమాసికం నాటికి అమ్ముడుపోని ప్రాజెక్టులు పూర్తి విస్తీర్ణం 28 మిలియన్ చదరపు అడుగులకు పైనే ఉందనే గణాంకాలే అందుకు నిదర్శనం. ఇది దేశంలోని ఇతర మెట్రో నగరాల కంటే ఎంతో ఎక్కువ. రూ. 2 కోట్ల కంటే ఎక్కువ (30,320 యూనిట్లు) ధర కలిగిన లగ్జరీ యూనిట్లు మార్కెట్‌ను ముంచెత్తాయని కుష్మన్ వేక్‌ఫీల్డ్ అధ్యయనంలో వెల్లడైంది. ఈ ఓవర్ సప్లయ్ 20 నెలల పాటు ఇన్వెంటరీ ఓవర్‌హాంగ్‌కు దారితీసేలా ఉందనీ, దీంతో డెవలపర్లు ప్రాజెక్టులను ఆలస్యం చేయాల్సి వస్తుందని, కొన్ని సందర్భాల్లో ప్రాజెక్టులను వదిలివేయాల్సి వస్తుందనే ఆందోళనకు దారితీసింది. ఇక ఆఫర్డబుల్ సెగ్మెంట్ ప్రాజెక్టులు తగ్గిపోవడం, హైడ్రా తర్వాత నగరంలో భవన నిర్మాణ అనుమతుల జారీలో జాప్యం జరగడంతో ప్రాజెక్టుల ఆమోదం సరఫరాడిమాండ్ అసమతుల్యతను కారణమైంది.

### ఆర్థిక పతనం

హైదరాబాద్ జిడిపికి 12-15% తోడ్పడే రియల్ ఎస్టేట్ రంగం పతనం స్థానిక ఆర్థిక వ్యవస్థను ఇబ్బందుల్లోకి నెట్టుతోంది. ముఖ్యంగా నిర్మాణ పరిశ్రమ ఉద్యోగాలను దెబ్బతీస్తోంది. 2025లో ప్రాజెక్టులు నిలిచిపోవడంతో 60,000 మందికి పైగా కార్మికులు నిరుద్యోగులుగా మారగా, ఎంతో మంది వేతన కోతలను ఎదుర్కొంటున్నారు. చిన్న కాంట్రాక్టర్లు కొత్త కాంట్రాక్టులలో 50% తగ్గుదల నివేదించింది. మెటీరియల్ సరఫరాదారులు సిమెంట్, స్టీల్, శానిటరీవేర్ డిమాండ్ 35-45% తగ్గడంతో ఇబ్బంది పడుతున్నారు. మాదాపూర్, కూకట్‌పల్లి వంటి ప్రాంతాలలో ఫర్నిచర్, గృహోపకరణాల రిటైల్ అమ్మకాలు 20-30% మేర తగ్గగా, కొన్ని వాణిజ్య సంస్థలు వ్యాపారాలనే మూసివేసే స్థాయికి చేరుకున్నాయి. 2025 మొదటి త్రైమాసికంలో గృహ రుణ దరఖాస్తులు 25% తగ్గడం, డెవలపర్లు రుణాలపై డిఫాల్ట్ చేయడంతో నిరర్థక ఆస్తులు పెరగడంతో బ్యాంకింగ్ రంగం తీవ్ర ఒత్తిడి గురవుతుందనే అంచనాలు ఉన్నాయి. ఈ సంక్షోభం ఫైనాన్సింగ్ కోసం ఎదురుచూసే ఎంతో మంది చిరు వ్యాపారులను కుంగదీస్తోంది. వాణిజ్య రియల్ ఎస్టేట్ కూడా పడిపోవడంతో, 2025 మొదటి త్రైమాసికంలో హైటెక్ సిటీలో కార్యాలయ టూ లేట్ల 23.1%కి పెరిగాయి. దీని వలన ఐటీ సంస్థలు నియామకాలు, విస్తరణను నిలిపివేయడంతో 202526 నాటికి 12,000 ఉద్యోగాలు కోల్పోయే అవకాశం ఉందనే కుష్మన్ వేక్ ఫీల్డ్ ఇటీవల విడుదల చేసిన నివేదిక ద్వారా తేలింది. అధిక ఆస్తి ధరలు, ఆర్థిక అనిశ్చితి కొనుగోళ్లను అడ్డుకోవడంతో వినియోగదారుల వ్యయం తగ్గింది. బంజారా హిల్స్‌లోని మాల్స్‌లో జన సంచారం 20% తగ్గిందని, నిలిచిపోయిన ప్రదేశాలకు సమీపంలో ఉన్న స్థానిక దుకాణాలు మూతపడుతున్నాయని నివేదించింది. దీంతోపాటు స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజుల రూపంలో ప్రభుత్వ ఆదాయం 2025 మొదటి త్రైమాసికంలో 7% తగ్గింది. మెట్రో విస్తరణ, ఫోర్త్ సిటీ వంటి ప్రాజెక్టులకు పరిమితమైన నిధులు కూడా పెట్టుబడిదారుల విశ్వాసానికి పరీక్ష పెడుతున్నాయి.

### విస్తృతమైన చిక్కులు

**రాష్ట్ర ఆర్థిక ఇంజిన్ లాంటి హైదరాబాద్ నగరానికి ఐటీ, ఫార్మా రంగాలే కీలకం. ఫార్మా సిటీ రద్దు, ఐటీ కారిడార్ మీదుగా శంషాబాద్ ఎయిర్ పోర్టుకు మెట్రో ప్రాజెక్టులను రద్దు చేయడం కూడా పెట్టుబడిదారులను భయపెట్టింది. మార్కెట్‌లో 30–35% ఉన్న ఊహాజనిత పెట్టుబడిదారులు తక్కువ రాబడి ఉందని భావించి వెనుకడుగు వేయడంతో మార్కెట్ దారుణంగా పడిపోయింది. పన్ను మినహాయింపులు, క్రమబద్ధీకరించబడిన నిబంధనలు, సరసమైన గృహ ప్రోత్సాహకాలు లేకపోవడంతో హైదరాబాద్ ఆర్థిక వ్యవస్థ దీర్ఘకాలిక తిరోగమనాన్ని ఎదుర్కొంటుంది. ప్రపంచ పెట్టుబడి గమ్యస్థానమైన నగరం పెట్టుబడులను ఆకట్టుకోలేకపోతుంది. ప్రైవేట్ ఈక్విటీ సంస్థలు వృద్ధి అవకాశాలపై ఆశలు సన్నగిల్లడంతో వెనుదిరిగే పరిస్థితి నెలకొంది. రియల్ ఎస్టేట్ సంక్షోభం తీవ్రతరం కావడంతో దేశ సాంకేతిక రాజధానిగా ఉండాలనే హైదరాబాద్ కలలు దాని స్వంత ఆశయం నీరుగారిపోతుంది.**

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం,
08.06.02025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





# నూతన వధూవరులను ఆశీర్వదించిన పల్లా సుందర్ రాంరెడ్డి

**దేవరుప్పుల, విశాలభారతి:**

మండలం,మన్ పహాడ్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యువజన నాయకుడు దామెర శ్రీనివాస్శ్వేత ల వివాహం తిరుమలగిరి మండలకేంద్రంలోని బాలాజి గార్డెన్స్ జరుగగా ఆ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి. వారి వెంట బిఆర్ఎస్ నాయకులు ఏల సుందర్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి,నాయకులు కుతాటి నరసింహులు,నియోజక వర్గ యూత్ అధ్యక్షుడు గడ్డం రాజు, మన్ పహాడ్ మాజీ సర్పంచ్ వర్రే మధు,దావుల వెంకన్నల,గ్రామ పార్టీ అధ్యక్షుడు వర్రె సందీప్ యాదవ్,దామెర యాదగిరి,బస్వ సుధాకర్, దామెర బిక్షపతి,తదితరులున్నారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ*



**మద్దూర్, విశాలభారతి:**

మండల కేంద్రంలో, పరిసర గ్రామాల్లో బక్రీద్ పండుగను వైభవంగా జరిపారు.ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లింలు అందరూ ఉదయాన్నే లేచి మద్దూర్ మున్సిపాలిటీ కేంద్రంలో గల ఈద్గా దగ్గరికి వెళ్ళి ప్రార్థనలు చేశారు. అనంతరం వారి మత గురువులు పండుగ విశిష్టత గురించి భోదిస్తూ,త్యాగానికి ప్రతీకగా బక్రీద్ పండుగ నిలుస్తుంది అని తెలిపారు.ప్రార్థన తర్వాత ఒకరికొకరు ఆలింగనం చేసుకొని,ఈద్ అల్ అధా ముబారక్ తెలుపుకున్నారు. ఈరోజున గొర్రెని బలి ఇచ్చి అందరికీ భోజనాలు పెడితే అల్లా వారిని చల్లగా చూస్తాడని నమ్ముతారు.

# నేడు క్యాబినెట్ విస్తరణ?



**తరువాయి భాగం**

భర్తీ చేయాల్సి ఉంది. అయితే ఏడాదిన్నరకు పైగా కేబినెట్ విస్తరణ జరగలేదు. దీంతో కాంగ్రెస్ పార్టీలో ఆశావాహుల సంఖ్య పెరిగింది. తమకు అవకాశం ఇవ్వాలంటూ అధిష్టానం చుట్టూ నేతలు తిరుగుతున్న పరిస్థితి. ఇటీవల మీనాక్షీ నటరాజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్‌గా నియమితులైన తర్వాత ఆశావాహులంతా కూడా ఆమె కలిసి మంత్రి పదవి కోసం వినతులు చేశారు. కొత్తగా ఎన్నికైన నేతలు, సీనియర్ నేతలు తమకు అవకాశం కల్పించాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డితో పాటు, ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ పెద్దలను కలుస్తున్నారు. ఈ క్రమంలో మంత్రి వర్గ విస్తరణపై కాంగ్రెస్ హైకమాండ్ సంకేతాలు ఇచ్చింది. రేపు మంత్రి వర్గ విస్తరణ ఉండే అవకాశాలు కన్పిస్తున్నాయి. దీనిపై ఈరోజు రాజ్ భవన్ నుంచి అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. మంత్రి వర్గ విస్తరణకు సంబంధించి ఏర్పాట్లు చేయాల్సిందిగా రాజ్ భవన్ వర్గాలను సీఎం కోరినట్లు తెలుస్తోంది. రేపు కేబినెట్ విస్తరణలో ముగ్గురికి చోటు దక్కే అవకాశం ఉంది. అయితే ఈ ముగ్గురు ఎవరనే దానిపై ఉత్కంఠ నెలకొంది. మంత్రి వర్గంలో చోటు దక్కించుకునేందుకు అనేక మంది పోటీ పడుతున్నారు. ఎస్సీ సామాజిక వర్గం నేతలు, రెడ్డి సామాజిక వర్గం నేతలు మంత్రి వర్గంలో స్థానం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు ఎస్సీ సామాజికవర్గానికి కేబినెట్ లో ప్రాధాన్యత లేదు. ముదిరాజ్ లకు కచ్చితంగా అవకాశం ఇస్తానని గత ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. అంతేకాకుండా మైనార్టీలకు కూడా కేబినెట్ లో చోటు లభించలేదు. ఈ క్రమంలో రేపటి కేబినెట్ విస్తరణలో బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన ఎమ్మెల్యేలకు చోటు లభించే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది.

**ఆ ముగ్గురికి మంత్రి పదవులు..**

తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో మరో ముగ్గురికి కొత్త మంత్రులుగా చోటు దక్కింది. పదేళ్ల తర్వాత పార్టీ అధికారంలోకి రావడంతో ఇప్పటి వరకు ఉన్న మంత్రులతో పాటు మరికొందరికి అవకాశం కల్పించింది పార్టీ హైకమాండ్. సామాజిక సమీకరణాలు, ప్రాంతాల వారిగా ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని దళిత, వెనుకబడిన సామాజిక వర్గాలకు చెందిన ఎమ్మెల్యేలను కొత్త మంత్రి పదవులకు ఎంపిక చేసింది. ఇక చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్‌ను మాల సామాజికవర్గం నుంచి మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ(మాదిగ)తో పాటు బీసీ నేత ముదిరాజ్ సామాజికవర్గానికి చెందిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని కూడా కొత్త మంత్రుల జాబితాలో చేర్చింది.



# త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ

**గరిడేపల్లి, విశాలభారతి:**

మండల కేంద్రంలో, పరిసర గ్రామాల్లో బక్రీద్ పండుగను వైభవంగా జరిపారు.ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లింలు అందరూ ఉదయాన్నే లేచి పొనుగోడు గ్రామం గల ఈద్గా దగ్గరికి వెళ్ళి ప్రార్థనలు చేశారు.అనంతరం వారి మత గురువులు పండుగ విశిష్టత గురించి భోదిస్తూ,త్యాగానికి ప్రతీకగా బక్రీద్ పండుగ నిలుస్తుంది అని తెలిపారు.ప్రార్థన తర్వాత ఒకరికొకరు ఆలింగనం చేసుకొని,ఈద్ అల్ అధా ముబారక్ తెలుపుకున్నారు. ఈరోజున గొర్రెని బలి ఇచ్చి అందరికీ భోజనాలు పెడితే అల్లా వారిని చల్లగా చూస్తాడని నమ్ముతారు.

# కాళేశ్వరంపై కాంగ్రెస్, బీజేపీ నేతలు దుష్ప్రచారం

- ప్రాజెక్టుపై కాంగ్రెస్ , బీజేపీ నేతల విమర్శలు
- నీళ్లు, నిధులు, నియామకాల కోసం తెలంగాణ ఉద్యమం చేశాం.
- నీళ్ల విషయంలో దశాబ్దాలుగా తెలంగాణకు అన్యాయం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,కేటీఆర్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్, బీజేపీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం తెలంగాణ భవన్‌లో కాళేశ్వరం ప్రాజెక్టుపై మాజీమంత్రి హరీష్‌రావు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. ఈ ప్రెజెంటేషన్ అనంతరం మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. తన విజ్ఞప్తి మేరకు హరీష్‌రావు కాళేశ్వరం ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారని తెలిపారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం తెలంగాణ ఉద్యమం చేశామని తెలిపారు. నీళ్ల విషయంలో దశాబ్దాలుగా తెలంగాణకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో అన్నీ దందాలు.. చందాలేనని షాకింగ్ కామెంట్స్ చేశారు

**కేసీఆర్‌పై అభాండాలు..**

ఎన్డీఎస్ఏ రిపోర్ట్ తప్పని.. బీజేపీ, కాంగ్రెస్ కార్యాలయాలు కట్టిన సంస్థ చెప్పిందని మాజీ మంత్రి కేటీఆర్ గుర్తుచేశారు. సుంకిశాల, ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలి ఎనిమిది మంది కార్మికులు చనిపోతే సీఎం రేవంత్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎందుకు మాట్లాడరని నిలదీశారు. కాళేశ్వరం విషయంలో మాత్రం అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. 371పిల్లర్లలో రెండు మాత్రమే కుంగాయని అన్నారు. తెలంగాణ నుంచి పంపిన మూటలతోనే ఢిల్లీలో కాంగ్రెస్ కార్యాలయం కట్టారని ఆరోపించారు. మేడిగడ్డ బ్యారేజ్ రెండు పిల్లర్లలో మాత్రమే పగుళ్లు వస్తే.. ప్రాజెక్టు మొత్తం కూలిపోయిందన్నట్లుగా కాంగ్రెస్ నేతలు, మంత్రులు దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కై కేసీఆర్‌పై అభాండాలు వేస్తున్నారని ఆరోపించారు. కాళేశ్వరం కమిషన్ పేరిట రేవంత్ ప్రభుత్వం నాటకాలాడుతోందని మండిపడ్డారు. మేడిగడ్డ బ్యారేజ్‌కు వెంటనే రిపేర్లు చేసి నీళ్లివ్వాలని తాము గతంలో కోరినా కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోలేదని కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు.

**మాగంటి గోపీనాథ్‌ని పరామర్శించిన మాజీ మంత్రి కేటీఆర్**

అంతకుముందు.. గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌ని మాజీ మంత్రి కేటీఆర్ పరామర్శించారు. మాగంటి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. మాగంటి గోపీనాథ్‌కి అందుతున్న చికిత్స వివరాలను వైద్యులను అడిగి కేటీఆర్ తెలుసుకున్నారు. కేటీఆర్ వెంట దాసోజు శ్రవణ్, రవీందర్‌రావు, మాలోతు కవిత, రాగిడి లక్ష్మారెడ్డి, ఇతర నాయకులు ఉన్నారు.

# మనిషి మెదడును సాంకేతికత భర్తీ చేయలేదు

- మనస్సాక్షి స్థానాన్ని టెక్నాలజీ సాహసించలేదు
- ఏఐ టెక్నాలజీలోని అల్గారిథమిక్ బయాస్‌పై ఆందోళనలు
- ఏఐ టూల్స్ ఏకపక్ష సూచనలను ఇచ్చాయనే నివేదికలొచ్చాయ్
- సీజేఐ బీఆర్ గవాయ్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

న్యాయపరమైన నిర్ణయాలను తీసుకునే క్రమంలో దోహదపడే ఉపకరణంగా సాంకేతికత ఉండాలే తప్ప, మనిషి మెదడు స్థానాన్ని భర్తీ చేసే పరిస్థితి రాకూడదని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ అన్నారు. విచక్షణ, ఇతరుల స్థితిని అర్థం చేసుకునే తత్వం, న్యాయపరమైన వివరణ వంటి విలువైన లక్షణాలను మరేదీ భర్తీ చేయలేదన్నారు. భారత న్యాయ వ్యవస్థలో సాంకేతికత పాత్ర" అనే అంశంపై లండన్ విశ్వవిద్యాలయంలోని 'స్కూల్ ఆఫ్ ఓరియంటల్ అండ్ ఆఫ్రికన్ స్టడీస్'(SOAS)లో సీజేఐ బీఆర్ గవాయ్ శనివారం కీలకోపన్యాసం ఇచ్చారు. ఆటోమేటెడ్ కాజ్ లిస్ట్‌లు, డిజిటల్ కియోస్కులు, వర్చువల్ అసిస్టెంట్ల వంటి ఆవిష్కరణలను న్యాయవ్యవస్థ స్వాగతిస్తున్నప్పటికీ, మానవ పర్యవేక్షణ, నైతిక మార్గదర్శకాలు, బలమైన శిక్షణలను వాటి అమలులో అంతర్భాగంగా ఉండేలా చూసుకోవాలని ఆయన సూచించారు. రాజ్యాంగపరమైన, సామాజికపరమైన వాస్తవికతలకు అనుగుణంగా దేశ అవసరాలను తీర్చేలా నైతిక వ్యవస్థలకు రూపకల్పన చేయగలిగే స్థితిలో భారత న్యాయవ్యవస్థ ఉందన్నారు. సమానత్వం, గౌరవం, న్యాయం అనే విలువలను ప్రతిబింబించేలా వ్యవస్థలను నిర్మించగలిగే సాంకేతిక నైపుణ్యం, న్యాయపరమైన దూరదృష్టి, ప్రజాస్వామిక ప్రభుత్వం భారత్‌కు ఉన్నాయని సీజేఐ పేర్కొన్నారు. మొదటి వారంలోనే ఆ ఆదేశమిచ్చాను"సీజేఐగా బాధ్యతలు చేపట్టిన మొదటి వారంలోనే నేను సుప్రీంకోర్టుకు చెందిన సెంటర్ ఫర్ రీసెర్చ్ అండ్ ప్లానింగ్ విభాగంతో సమావేశమయ్యాను. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), అధునాతన సాంకేతికతలను దేశ న్యాయవ్యవస్థలో నైతిక రీతిలో ఎలా వినియోగించొచ్చు అనే దానిపై సమగ్ర నివేదికను రూపొందించమని నిర్దేశించాను" అని భారత ప్రధాన న్యాయమూర్తి గుర్తుచేశారు. "విశ్వాసం, పారదర్శకతలను మరింతగా పెంచుకునేందుకు టెక్నాలజీని వాడేలా తప్ప, న్యాయ నిర్ణయాలు తీసుకునే క్రమంలో మానవ మనస్సాక్షిని అది భర్తీ చేయకూడదు" అని సీజేఐ బీఆర్ గవాయ్ అభిప్రాయపడ్డారు. "కేసుల మేనేజ్‌మెంట్ నుంచి లీగల్ రీసెర్చ్, డాక్యుమెంట్ ట్రాన్స్‌లేషన్, ప్రెడిక్టివ్ అనలిటిక్స్ దాకా ప్రతీచోటా ఏఐ టూల్స్ వినియోగం పెరిగింది. టెక్నాలజీని న్యాయవ్యవస్థ అందిపుచ్చుకుంటోంది. అయితే ఈ సాంకేతికతను వినియోగించే క్రమంలో, అది అందించే సమాచారంపై ఆధారపడే సందర్భాల్లో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలి" అని ఆయన సూచించారు. ఏఐ టెక్నాలజీలో ఆందోళన రేకెత్తించే అంశాలివీ "న్యాయ వ్యవస్థల్లో ఏఐ నైతిక వినియోగంపై ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా చర్చలు జరుగుతున్నాయి. అయితే అల్గారిథమిక్ బయాస్, తప్పుడు సమాచారం, డాటా మానిప్యులేషన్, విశ్వసనీయతకు భంగపాటు వంటి అంశాలు ఆందోళన రేకెత్తిస్తున్నాయి. ఉదాహరణకు ఒక క్రైమ్ కేసులోని బాధిత వ్యక్తి వివరాలు ఎట్టి పరిస్థితుల్లోనూ బయటికి లీక్ కాకూడదు. ఏఐ ఎర్రర్ వల్లనో, తప్పుడు ప్రొటోకాల్స్ వల్లనో ఆ సమాచారం లీకైతే ప్రమాదం. సరైన పర్యవేక్షణ లేకపోవడంతో ఏఐ టూల్స్ కల్పిత సమాచారాన్ని, ఏకపక్ష సూచనలను ఇచ్చినట్లు ఇటీవలే పలు కేసుల్లో వెల్లడి కావడం గమనార్హం" అని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ వివరించారు. భాష, ప్రాంతం, ఆదాయం, డిజిటల్ అక్షరాస్యతలతో సంబంధం లేకుండా దేశంలోని ప్రతీ పౌరుడికి న్యాయం దొరకాలి అనేది తమ అంతిమ లక్ష్యమన్నారు. న్యాయ వ్యవస్థలో సాంకేతికతను వినియోగించినా, అది ప్రజలకు ఉపయోగపడేలా, నైతికతకు భంగం కలిగించని రీతిలో ఉండాలని పేర్కొన్నారు. ఇందుకోసం లా స్కూళ్లు, పౌర సమాజం, న్యాయసేవా సంస్థలు, ప్రభుత్వాలు కలిసికట్టుగా పనిచేయాలని సీజేఐ పిలుపునిచ్చారు.

**ఆర్బిట్రేషన్ వ్యవహారాలను ఇకపైనా గుర్తిస్తాం, గౌరవిస్తాం**

లండన్ ఇంటర్నేషనల్ డిస్ప్యూట్స్ వీక్ సందర్భంగా సింగపూర్ ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ సెంటర్(సియాక్), ట్రైలీగల్ లా ఫైమ్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన సదస్సులోనూ భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రసంగించారు. సియాక్ ఏడో విడతలో విడుదల చేసిన నిబంధనల వల్ల భారతదేశ సంబంధిత ఆర్బిట్రేషన్ (మధ్యవర్తిత్వ) కేసులపై పడిన ప్రభావం గురించి ఆయన మాట్లాడారు. గత 10 నుంచి 15 ఏళ్లలో ఆర్బిట్రేషన్ వ్యవహారాలకు పరిష్కారాన్ని కనుగొనడంలో భారత్ చాలా ముందడుగు వేసిందని సీజేఐ తెలిపారు. మధ్యవర్తిత్వ చర్చల వ్యవహారాల స్వతంత్రతను భారత న్యాయవ్యవస్థ ఇకపైనా గుర్తిస్తుందని, గౌరవిస్తుందని ఆయన స్పష్టం చేశారు



# యువకుని కుటుంబాన్ని పరామర్శించిన జెఎస్ఆర్

**ఎల్కతుర్తి,విశాలభారతి:**

మండల కేంద్రంలోని గుంటూరుపల్లి గ్రామానికి చెందిన నెట్టం సతీష్ జూన్ 01న గడ్డి మందు తాగి మృతి చెందిన విషయం తెలుసుకున్న వృక్ష ప్రసాద దాత జాన్నపు రెడ్డి సురేందర్ రెడ్డి మృతి చెందిన సతీష్ తల్లి తండ్రులయినా వెంకటేశ్వర్లు మంజులను పరామర్శించారు. వారి కుటుంబానికి మనోధైర్యం ఇవ్వాలని హ భగవంతుణ్ణి కోరినట్టు తెలిపారు. వారి కుటుంబానికి అన్ని వేళలా అండగా వుంటామని తెలిపారు. పరామర్శించిన వారిలో బిజెపి మండల పార్టీ మాజీ అధ్యక్షులు కూడుతడి చిరంజీవి, మండలం మాజీ సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు బూరుగుల రామ రావు, డా. దేవేందర్ రెడ్డి, కోరే పున్నం చందర్, నాంపల్లి అశోక్, కడారి కిరణ్,తదితరులు పాల్గొన్నారు.




# సిపిఐ కుత్బుల్లాపూర్ గ్రామ కార్యదర్శి పొన్నాల

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

అబ్దుల్లాపూర్మెట్ మండలం పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కుత్బుల్లాపూర్ గ్రామ శాఖ సమావేశంలో కార్యదర్శి పొన్నాల యాదగిరి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామశాఖ సమావేశంలో సిపిఐ పార్టీ కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్ర చారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవీంద్ర చారి మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించే నాయకులను గుర్తిస్తుందని అన్నారు. కష్టపడి పనిచేసే ప్రతి ఒక్క కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ ముత్యాల యాది రెడ్డి, సిపిఎం పార్టీ మాజీ కౌన్సిలర్ అజ్మీరా హరి సింగ్ నాయక్, రంగారెడ్డి జిల్లా ప్రజానాట్యమండలి ప్రధాన కార్యదర్శి వేణుగోపాల చారి, మండల కార్యవర్గ సభ్యులు పొన్నాల యాదగిరి,బాల్ రెడ్డి, గణేష్, గోపి,లావణ్య తదితరులు పాల్గొన్నారు

# జెడ్పిహెచ్ఎస్ విద్యార్థుల సత్తాచాటారు




**పెద్ద అంబర్ పేట్,విశాలభారతి:**

రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం మజీద్పూర్ గ్రామంలో జడ్పిహెచ్ఎస్ విద్యార్థులు నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ ( ఎన్ ఎంఎం ఎస్) పరీక్షల్లో అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ పాఠశాల నుంచి 15 మంది విద్యార్థులు ఎన్ఎంఎంఎస్ కు ఎంపికై జిల్లాల్లో రెండవ స్థానం సాధించారు, కేంద్ర ప్రభుత్వం నిర్వహించే ఈ పరీక్షలు 8 వ తరగతి చదివే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాల్గొని, మెరిట్ సాధించిన వారికి ఇంటర్మీడియట్ పూర్తయ్యే వరకు ఆర్థిక సాయం అందజేస్తారు, ఈ పథకానికి రంగారెడ్డి జిల్లా నుంచి మొత్తం 285 మంది విద్యార్థులు ఎంపిక కాగా మజీద్పూర్ జడ్పిహెచ్ఎస్ నుండి 15 మంది విద్యార్థులతో జిల్లాలో రెండవ స్థానం నిలిచింది ఈ విజయంపై పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

ఆదివారం,
08.06.02025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com






# సిపిఎం జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

- సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి.

**సూర్యాపేట, విశాలభారతి:**

జూన్10,11,12 తేదీలలో హుజూర్ నగర్ పట్టణ కేంద్రంలోని శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్ లో జరిగే సిపిఎం పార్టీ సూర్యాపేట జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న పార్టీ జిల్లా కమిటీ సభ్యులకు, మండల కమిటీ సభ్యులకు మూడు రోజులపాటు రాజకీయ చైతన్యం కలిగించడం జరుగుతుందన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ ప్రజలపై పెనుబారం మోపుతుందన్నారు. ఆదివాసి హక్కుల కోసం పోరాడుతున్న మావోయిస్టులను హతం చేస్తుందన్నారు. చర్చలకు సిద్ధమని చెప్పిన వినకుండా నరమేధాన్ని చేస్తుందన్నారు. మరో పక్క పాకిస్తాన్ తో చర్చలు జరుపుతూ కాల్పుల విరమణ ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం మరోపక్క ఈ దేశ పౌరులైన మావోయిస్టుల పై మారణ హోమం సృష్టిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించి 10 సంవత్సరాలు అవుతున్న భౌగోళిక తెలంగాణగా మాత్రమే అవతరించిందన్నారు. ఈ శిక్షణ తరగతులకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం తదితరులు హాజరవుతున్నారని చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కోలిశెట్టి యాదగిరిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టి పెళ్లి సైదులు, కోట గోపి పాల్గొన్నారు.

# ఘనంగా బక్రీద్ పర్వదిన వేడుక



**చౌటుప్పల్, విశాలభారతి:**

పట్టణ కేంద్రంలోని ముస్లింలు బక్రీద్ పర్వదిన వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రార్థన మందిరం మసీద్ వద్దకు అందరూ కలిసి అధిక సంఖ్యలో పాల్గొని దేవునికి ప్రార్థన చేశారు. తదనంతరం మత గురువుల బోధనలు విని, అలైబాలై తీసుకొని చిన్నా, పెద్ద అందరూ కలిసి బక్రీద్ పర్వదిన వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంలో పట్టణ పోలీసులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ మహమ్మారి అంతం చేయాలి

- ఆరోగ్యవంతమైన జ్ఞాన సమాజాన్ని నిర్మించాలి
- మహిళల్లో చైతన్య నింపిన పోరుయాత్ర
- హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ చైర్మన్ కవ్వా లక్ష్మారెడ్డి





**విశాలభారతి,ఎల్కతుర్తి:**

డ్రగ్స్ పోరు యాత్రలో భాగంగా మూడో రోజు దండేపల్లి, వీర నారాయణపూర్, వల్లభాపూర్, సూరారం, కోతుల నడుమ గ్రామాలలో నిర్వహించారు. ఈ యాత్రలో కవ్వా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఇంటి మనుగడకు మహిళల పాత్ర ఎంత ముఖ్యమో గ్రామాల సమగ్ర అభివృద్ధికి మహిళా సంఘాలు కృషి చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఇల్లు అభివృద్ధికి గ్రామాభివృద్ధికి మద్యం, బెల్ట్ షాపులు అపశకనాలుగా అడ్డుపడుతుంటే వాటికి తోడు డ్రగ్స్ మహమ్మారి గ్రామాల్లోకి విస్తరించి విద్యార్థి యువత జీవితాలను నాశనం చేస్తున్నాయని పేర్కొన్నారు. పోలీసులతో పాటు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు కలిసి డ్రగ్స్ మహమ్మారి అంతం చేసి ఆరోగ్యవంతమైన జ్ఞాన సమాజాన్ని నిర్మించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీపతి రవీందర్ గౌడ్ వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, అంబేద్కర్ సంఘం హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షులు సాతూరి చంద్రమౌళి, అక్కన్నపేట మండల జెసి కోఆర్డినేటర్ వేముల జగదీష్, చెంచు ఐలయ్య, సీసీ రవీందర్, వివో ఏలు, సిఏలు, మహిళలు, ప్రజాప్రతినిధులు తదితరలు పాల్గొన్నారు.

# జనంసాక్షి ఎడిటర్ రెహమాన్ పై పెట్టిన అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలి

- టిడబ్ల్యూజేఎఫ్ డిమాండ్





**కరీంనగర్, విశాలభారతి:**

జనం సాక్షి పత్రిక ఎడిటర్ ముజీబుర్ రెహమాన్ పై కేసు నమోదు చేయడం అప్రజాస్వామికమని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు, జిల్లా ఉపాధ్యక్షుడు నల్లగొండ సత్తయ్య అన్నారు. శనివారం వారు ప్రకటన విడుదల చేశారు. తక్షణమే అక్రమ కేసు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ప్రశ్నించే గొంతులను నొక్కడంలో భాగంగానే అక్రమ కేసుల బనాయింపు అని అన్నారు. కాలుష్యాన్ని వెదజల్లుతున్న ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా రైతాంగం జరుపుతున్న పోరాటంలో రెహమాన్ ను బాధ్యుడిగా పేర్కొంటూ ఆయనపై అక్రమ కేసు బనాయించడం సరైంది కాదన్నారు. ఇది ముమ్మాటికీ ప్రశ్నించేవారి గొంతునొక్కడమేనని, బాధ్యతాయుతమైన పత్రిక ఎడిటర్ పై అక్రమ కేసులు పెట్టడం అన్యాయమన్నారు. ప్రజలతో పాటు ఆందోళనలో పాల్గొనకపోయినప్పటికీ, రైతుల ఆందోళనకు సంబంధించిన వార్తలు ప్రచురించినందుకు జర్నలిస్టు రెహమాన్ ను ప్రధాన నిందితుల్లో చేర్చడం దుర్మార్గమని అన్నారు. వ్యతిరేక వార్తలపై ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు ఫిర్యాదు చేయాలి తప్ప అక్రమంగా కేసులు నమోదు చేయటం సరికాదని సూచించారు. పెద్ద ధన్వాడలో ఇథనాలు ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా జరిగిన నిరసనలో ప్రత్యక్షంగా రెహమాన్ ఘటనాస్థలిలో లేకపోయినా... ఫ్యాక్టరీ యాజమాన్యం ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాజోలి పోలీసులు కేసు నమోదు చేయడం కక్ష సాధింపు చర్యలో భాగమన్నారు. ఇది ముమ్మాటికి పత్రిక స్వేచ్ఛపై దాడి చేయడమే అని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల నిరసన, వ్యతిరేకతను కళ్లకు కట్టినట్లు ప్రచురించడంతోనే ఫ్యాక్టరీ యాజమాన్యం తట్టుకోలేకపోకనే ఇటువంటి కక్ష కట్టి అక్రమ కేసు పెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. పర్యావరణానికి, జల కాలుష్యానికి కారణమవుతున్న ఇథనాల్ ఫ్యాక్టరీ యాజమాన్యంపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, యాజమాన్యం ఇచ్చిన తప్పుడు ఫిర్యాదుపై సమగ్ర విచారణ జరిపించి జనం సాక్షి సంపాదకుడు రెహమాన్ పై పెట్టిన అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు.




# ఘనంగా శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ దేవి హోమ పూజ

**విశాలభారతి, ఎల్కతుర్తి:**

ఎల్కతుర్తి మండలంలోని వీరనారాయణపూర్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో హోమం పూజ కార్యక్రమం ఎల్లమ్మ తల్లి గుడి దగ్గర ఘనంగా జరిగింది. గౌడ కులస్తులు పెద్ద ఎత్తున డప్పు చప్పుల మధ్య పూజా కార్యక్రమానికి తరలివచ్చి తమ కుటుంబ సభ్యులతో హోమ పూజలో పాల్గొన్నారు. మొదటి రోజు శుక్రవారం జమాదాగ్ని, మహాముని విగ్రహాలను ఊరిగించారు. శనివారం హోమం పూజ నిర్వాయించారు. ఆదివారం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి జమదాగ్ని ముని, శిల యంత్ర ప్రాణ ప్రతిష్టపన, అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తునట్టు తెలిపారు. సోమవారం రోజునా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి బోనాలు సమర్పించుట, కళ్యాణం జరుపబడునని గౌడ సంఘము నాయకులు తెలిపారు.

**శ్రీ రేణుక ఎల్లమ్మ గుడికి కళాషం బహుకరణ**

వీరనారాయణపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ గౌరవ అధ్యక్షులు, నార్లగిరి మొగిలి ఆయన కుటుంబ సభ్యులు శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి గుడికి 65,000 వేల రూపాయలు విలువచేసే కళషము ను గుడికి బహుమనంగా ఇచ్చారు. ఆయన కళషమును చెన్నై నుండి తీసుకువచ్చారు.





# ఘనంగా 11 ఏళ్ల కార్యశాల కార్యక్రమం

**చౌటుప్పల్, విశాలభారతి:**

పట్టణ కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షురాలు కడారి కల్పన ఆధ్వర్యంలో లింగోజిగూడెంలోని శ్రీ చీకోటి విజయలక్ష్మి గార్డెన్ లో వికసిత భారత్, అమృతకాలం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరిపాలన 11 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా చౌటుప్పల మున్సిపాలిటీ కార్యాశాల నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు దర్శనం వేణు కుమార్ విచ్చేసి తదనంతరం వారు మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి ఎన్నో సంస్కరణలు ప్రవేశపెట్టి బడుగు బలహీన వర్గాలకు ఆషా జ్యోతిగా మారారు. తధానంతరం పట్టణ అధ్యక్షులు కడారి కల్పన మాట్లాడుతూ పహల్గాం లో ఉగ్రవాదులు అభంశుభం తెలియని అమాయకులను బలిగొన్న సందర్భంగా భారత ప్రభుత్వం ఆపరేషన్ సింధూర్ చేపట్టి పాకిస్తాన్ ఉగ్రవాదులను అంతం చేసి భారత మహిళల సింధూరానికి రక్షణగా నిలబడ్డ మన జవానులకు వందనాలు సమర్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు రమణ గోని శంకర్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, చినుకని మల్లేశం, ఆలే చిరంజీవి, పోలోజు శ్రీధర్ బాబు, కట్ట కృష్ణ, వనం ధనంజయ, తడక సురేఖ, నల్ల అంజయ్య, అమృతం దశరథ, గోషిక పురుషోత్తం, కడారి ఐలయ్య, తోకల సాయి కుమార్, బుడ్డ సురేష్, గోషిక నీరజ, పాలెం అశోక్ గౌడ్, నల్ల శివప్రసాద్, గుండెబోయిన వేణు, వంగాల రమాకాంత్, ఊదరి రంగయ్య తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి మండల కార్యశాల కార్యక్రమం

**చౌటుప్పల, విశాలభారతి:**

మోడీ 11 సంవత్సరాల పాలన అమోహం నాగం వర్షిత్ రెడ్డి జిల్లా అధ్యక్షులు మండలంలోని ఎల్లగిరి గ్రామం రిక్కల సత్తిరెడ్డి ఫంక్షన్ హాల్ లో ఆ పార్టీ మండల అధ్యక్షులు కైరం కొండ అశోక్ మరియు ఈ సమావేశ ఇంచార్జ్ పిట్టల శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ మండల కార్యశాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి నల్లగొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగ వర్షిత్ రెడ్డి విచ్చేసి, తదనంతరం వారు మాట్లాడుతూ 11 సంవత్సరాల మోడీ పరిపాలన ఒక అమోహం అని, వికసిత్ భారత్ అమృతకాలం సేవ సుపరిపాలన పేదల సంక్షేమం కోసం 11 సంవత్సరాల నుండి దేశ ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలన గురించి కార్యకర్తలకు వివరిస్తూ దిన దినాన భారతదేశాన్ని ఉన్నతమైనటువంటి స్థానానికి తీసుకొచ్చినటువంటి మోడీ పరిపాలనలో భాగంగా గ్రామ గ్రామాన ప్రజలందరికీ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలన్నీ వివరిచారు. ఈ సమావేశానికి బిజెపి నాయకులు దూడల భిక్షం, రీక్కల సుధాకర్ రెడ్డి, చినుకని మల్లేశం గడ్డం, నరసింహ మండల ప్రధాన కార్యదర్శులు పద్ధతి శేఖర్ గౌడ్, యాస అశోక్ రెడ్డి, నాటి మల్లేశం గౌడ్, ఉదరి దివ్య, పులిగిల్ల శ్రీనివాస్ చారి, బర్మ నాగరాణి, పగిళ్ల లింగారెడ్డి, నునే మాధవి, నునే సహదేవ్, అల్మాస్ పేట గౌతమ్, తోకల మహేందర్ రెడ్డి, రవీందర్ బద్దం, మునుకుంట్ల వెంకటేష్ గౌడ్, ఫకీర్ పారిజాత, ఫకీరు శ్రీనివాస్ రెడ్డి, మొర నాగేష్, పసునగొని శ్రీశైలం నామనీ నరేష్, బత్తుల కిష్టయ్య బొంగు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఈద్గా బక్రీద్ పండుగ వేడుకలు

**ఎల్కతుర్తి,విశాలభారతి:**

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఈద్గాలో ముస్లిం సోదరులందరూ ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు జరుపుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా స్థానిక ఎస్సై ఎ ప్రవీణ్ కుమార్, కానిస్టేబుల్ బుచ్చిలింగం పాల్గొన్నారు. ఈద్గలో పండగ నమాజును చదువుకొని చిన్న పెద్దలందరూ ఈద్ ముబారక్ ను చెప్పుకొని ఒకరినొకరు అలింగణం చేసుకొని కలుసుకున్నారు. తదనంతరం ఇండ్లలో కుర్బానీ కార్యక్రమంలో జరుపుకొని ముస్లిం పెద్ద అందరికీ మటన్ పంపిణి జరుపుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ ప్రెసిడెంట్ యాకూబ్ పాషా, అక్తార్ ఆలీ, సిరీజ్, అజీజ్, రఫీ, అహ్మద్, యూనిస్, యాసీన్, బడే సాబ్, సలీం, మహమ్మద్, కాజా అన్వర్, నయిమ్రుద్దీన్, ముస్లిం సోదరులందరూ పాల్గొన్నారు



# దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేసి సాగునీరు అందించాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి

**ఎల్కతుర్తి,విశాలభారతి:**

దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేసి సాగునీరు అందించాలని మండల కేంద్రంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి అన్నారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. దేవాదుల ప్రాజెక్టు ద్వారా చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించేందుకు అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టును పూర్తి చేసి రైతన్న ఆదుకోవాలని.. అనేకసార్లు ఈ ప్రాంత ఎమ్మెల్యేలకు అధికారులకు విన్నవించిన కూడా నిర్లక్ష్యంగా వ్యవహారం జరుగుతా ఉంది దీని ద్వారా రైతాంగానికి రబీ సీజన్లో చివరి ఆయకట్టు రైతన్న కందకుండా నీరు కాలల ద్వారా పోవడం లేదు మధ్య మధ్యలో గండ్లు పడి నీరు వృధాగా పోతుంది. వెంటనే ఈ సమస్యను పరిష్కారం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి చొరవ చూపి శాశ్వత పరిష్కారం చేయాలని సిపిఐ జిల్లా సమితి డిమాండ్ చేస్తుంది. ఉమ్మడి వరంగల్. కరీంనగర్ .మెదక్ జిల్లాలకు సరిహద్దుగా ఉన్న ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 100 పడకల దవాఖానగా ఏర్పాటు చేసి ప్రమాదాల గురై. కొద్ది గంటల్లో ప్రాణాలు పోయే చికిత్స అందిస్తే బ్రతికే వారు కానీ దూరంగా ఉన్న వరంగల్ ఎంజీఎం ఉండడంవల్ల గాలిలో ప్రాణాలు ప్రజలు కోల్పోతున్నారు. దీనిని గమనించి ఇప్పటికే మంత్రి పొన్నం ప్రభాకర్ కి సిపిఐ కార్యకర్తలు నాయకులు దృష్టికి తీసుకపోవడం జరిగింది వెంటనే మంత్రి పొన్నం ప్రభాకర్ వంద పడగల దవాఖాన గా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉట్కూరి రాములు, జిల్లా కౌన్సిల్ సభ్యులు మద్రి శ్రీనివాస్, మండల కార్యదర్శి శనగరపు రాజకుమార్, సహాయ కార్యదర్శి గడ్డం రాజనర్సు, సిపిఐ మండల నాయకులు తండ ముందయ్య, బొంత మల్లయ్య, ఆరేపల్లి చంద్రమౌళి, కర్రే రామస్వామి, మిట్టపల్లి ఆనందం, తదితరులు పాల్గొన్నారు

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం,
08.06.02025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


## రవీందర్ రెడ్డి కుటుంబానికి పరామర్శ



**దేవరుప్పల, విశాలభారతి:**

మండలం నిర్మాల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బండ రవీందర్ రెడ్డి గారి తల్లి లక్ష్మమ్మ మృతిచెందగా, ఈ రోజు వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలియజేసిన జనగామ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి మరియు బబ్బూర్ శ్రీకాంత్ గౌడ్ లు వారి వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు వడ్లకొండ వినయ్, కాడబోయిన యాదగిరి, వడ్లకొండ చిన్న ఉప్పలయ్య, మేడ సాగర్,తదితరులు పాల్గొన్నారు.

# మహిళపై కత్తితో దాడి

- గొడవ వద్దనందుకు ఘాతుకం
- నిందితుడి అరెస్టు..
  రిమాండ్ తరలింపు..



**రాజేంద్రనగర్, విశాలభారతి:**

గొడవ పడకండి అని దంపతులను వారించడంతో కత్తితో దాడి చేశాడు ఓ ప్రబుద్ధుడు.. మైలార్ దేవులపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మధుబన్ కాలనీలో శనివారం ఈ ఘటన వెలుగు చూసింది.

**పోలీసులు తెలిపిన కథనం ప్రకారం..**

మధబన్ కాలనీలో సలీం, మున్నీ దంపతులు నివాసం ఉంటున్నారు మద్యం మత్తులో ఉన్న సలీం శుక్రవారం రాత్రి భార్యతో గొడవపడ్డాడు వారికీ సర్దిచెప్పేందుకు పొరుగన ఉండే జుబేదా వెళ్లింది మాకే నీతులు చెబుతావా! అంటూ ఒక్కసారిగా కోపోద్రిక్తుడైన సలీం ఇంట్లో ఉన్న కత్తితో జుబేదాపై దాడి చేశాడు. ఆమెకు తీవ్ర రక్తస్రావమై అపస్మారక స్థితిలోకి వెళ్ళింది. వెంటనే పోలీసుల ఘటన స్థలానికి చేరుకొని వివరాల సేకరించారు. నిందితుడిని అరెస్టు చేసి హత్యాయత్నం కింద నమోదు చేసి రిమాండు కు తరలించారు.

# రోడ్డు ప్రమాదంలో ఇంజనీరింగ్ విద్యార్థి మృతి

- ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్
  పరిధిలో ఘటన
- మరొకరికి తీవ్ర గాయాలు



**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**

రోడ్డు ప్రమాదంలో ఇంజనీరింగ్ విద్యార్థి మృతి చెందిన సంఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. ఇబ్రహీంపట్నం సీఐ జగదీష్ తెలిపిన వివరాల ప్రకారం... మంచిర్యాలకు చెందిన రుతికేష్ గురునానక్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మూడవ సంవత్సరం చదువుతున్నాడు. కాగా శుక్రవారం గురునానక్ కాలేజీ లో ఫెర్వెల్ పార్టీ ని నిర్వహించారు. పార్టీ అనంతరం తన క్లాస్మేట్ అయిన సంజయ్ మంగళ్ పల్లి హాస్టల్ లో ఉంటున్నాడు. కాగా అందరూ కలిసి పార్టీ చేసుకుందామని అనుకోని రుతికేష్, శంకర్ లు ఒక బైక్ మీద మరో ముగ్గురు మరొక బైక్ పై వెళ్లి పార్టీ అనంతరం తిరుగు ప్రయాణంలో ఉన్నారు. అర్ధరాత్రి 1:30 గంటల సమయంలో రుతికేష్ బైక్ డ్రైవింగ్ చేస్తుండగా శంకర్ వెనకాల కూర్చున్నాడు. శేరిగూడ గాంధీ విగ్రహం సమీపంలో శ్రీనివాస మెడికల్ హాల్ దగ్గర బైక్ అదుపుతప్పి మెడికల్ హాల్ బయట ఉన్న రేకుల షెడ్డు బలంగా ఢీ కొనడంతో రుతికేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. శంకర్ గాయాలతో ఇబ్రహీంపట్నం లిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

- ఈద్గాలు, మసీదుల్లో సామూహిక ప్రార్ధనలు
- ముస్లింలకు ఎమ్మెల్యే జీఎంఆర్ శుభాకాంక్షలు





**పటాన్ చెరు,విశాలభారతి**

బక్రీద్ వేడుకలను ముస్లింలు శనివారం భక్తిశ్రద్ధలతో, ఘనంగా జరుపుకున్నారు. త్యాగానికి ప్రతిక బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని పటాన్ చెరు నియోజకవర్గంలో ముస్లిం సోదరులు ఈద్గాలు, మసీదుల్లో సామూహిక ప్రార్ధనలు (నమాజ్) చేశారు. ప్రార్ధనల అనంతరం పశువులను గావించి పంచిపెట్టారు. బక్రీద్ పండుగ సందర్భంగా కులమతాలకు అతీతంగా ఆలింగనం చేసుకొని ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పండుగను పురస్కరించుకుని రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు ఈద్గాలు, మసీదులు వద్ద చేరుకొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

**త్యాగానికి ప్రతీక బక్రీద్ పర్వదినం..**
**-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

త్యాగానికి చిహ్నమైన బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరీ సోదరీమణులందరికీ పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. బక్రీద్ పర్వదినం పురస్కరించుకొని తన నివాసంలో ఏర్పాటు చేసి కార్యక్రమంలో ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లింలు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండుగలలో ఈ బక్రీద్ పండుగ ఒకటని అన్నారు. ఈ పండుగ త్యాగానికి ప్రతీక అని పేర్కొన్నారు.

**బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన ఆదర్శ్ రెడ్డి..**

బక్రీద్ పండుగ సందర్భంగా బీఆర్ఎస్ పటాన్ చెరు నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి ముస్లిం సోదరీ సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. పలువురు ముస్లిం నాయకుల ఇంటికి వెళ్లి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసి ఆప్యాయతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ మైనారిటీల సంక్షేమం కోసం గత కెసిఆర్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి చిత్తశుద్ధితో అమలు చేసిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, కరికె సత్యనారాయణ, మైనార్టీ ప్రెసిడెంట్ అజీముద్దీన్, మైనార్టీ నాయకులు కుతుబద్దీన్, సర్కిల్ అధ్యక్షుడు పరమేష్ యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జంగయ్య యాదవ్, పాటి సత్యనారాయణ, దేవేందర్ చారి తదితరులు పాల్గొన్నారు.



## కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ దేవాలయ కమిటీ చైర్మన్ గా ఈదులకంటి సత్యనారాయణ రెడ్డి

**ఎల్బీనగర్ విశాలభారతి:**

పురాతన చరిత్ర కలిగిన కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ దేవాలయ నూతన కమిటీ చైర్మన్ గా ఈదులకంటి సత్యనారాయణ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం ధ్యానాంజనేయ దేవాలయంలో జరిగిన ఆలయ కమిటీ సమావేశంలో రంగారెడ్డి జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్, ఆలయ ఈవో లావణ్య సమక్షంలో ఆలయ ధర్మకర్తలు సత్యనారాయణ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నూతన చైర్మన్ ఈదులకంటి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. వందలాది సంవత్సరాల చరిత్ర కలిగిన కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ దేవాలయానికి చైర్మన్ గా ఎన్నిక కావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని అన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు ఆలయ అభివృద్ధికి పాటుపడతామని అన్నారు. తమ నియామకానికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రి కొండ సురేఖ, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్,మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఈదులకంటి సత్యనారాయణ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు దిండు ప్రవీణ్ గౌడ్, తోకటి కిరణ్ కుమార్, సింగంశెట్టి శ్రీనివాస్, జనంపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, నారాయణ దుర్గా రెడ్డి, కుకునూరి గోపాల్ రెడ్డి, పూల నాగరాజు, కంచర్ల కవిత, ఓరుగంటి నరేష్, కొండ్ర సంతోష్ కుమార్, ఎనుముల రవీందర్ రెడ్డి, బండి గారి శ్రీనివాస్ గౌడ్, ఎక్స్ అఫీసియో మెంబర్ ఎస్ అంబా ప్రసాద్ ఆలయ అర్చకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్ లో ఘనంగా బక్రీద్ వేడుకలు

**బోడుప్పల్,విశాలభారతి:**



త్యాగానికి, విశ్వాసానికి, మానవతా విలువలకు, మత, సామాజిక ఐక్యతను పెంపొందించే బక్రీద్ పండుగను మేడ్చల్ మాల్కాజ్గిరి జిల్లా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. నగరంలోని ప్రఖ్యాత కుతుబ్షాహీ అలంగీర్ మస్జీద్ నందు ముస్లింలు ప్రత్యేక "ఈద్ అల్ అధా "ప్రార్ధనలు నిర్వహించారు. ఖుర్బానీ అంటే బలిదానం ఇవ్వడం, త్యాగం అనే అర్థాలున్నాయని ముస్లీం పెద్దలు అన్నారు. ఖుర్బానీ ఇవ్వడానికి హజరత్ ఇబ్రహీం అనే ప్రవక్త త్యాగమే కారణమని చెప్పారు. బక్రీద్ రోజున మాంసాన్ని మూడు భాగాలుగా చేసి ఒక భాగం పేదలకు, రెండో భాగం బంధువులకు, మరో భాగం తన కుటుంబం కోసం వినియోగించడం ఆనవాయితని ముస్లీం సోదరులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ తాజుద్దీన్, మహబూబ్ అలీ, ఖాదర్, హమీద్,పాషా,షఫీ, ఉరూజ్, ఫిరోజ్,అబ్బాస్, నిజాం,జాకీర్ తదితరులు పాల్గొన్నారు.



# రైతుల ఆర్ధిక అభ్యున్నతికి కృషి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- రుద్రారంలో పిఎసిఎస్ దుకాణాల సముదాయం ప్రారంభం

**పటాన్ చెరు,విశాలభారతి**

వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునికతను జోడించి అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రైతుల ఆర్థిక అభ్యున్నతికి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు దన్నుగా నిలవాలని ఆయన కోరారు. పటాన్ చెరు మండలం రుద్రారం గ్రామ పరిధిలోని పిఎసిఎస్ ఆవరణలో 40 లక్షల రూపాయలతో నిర్మించిన దుకాణాల సముదాయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని రైతులు పండించిన పంటల నిలువ కోసం ఆధునిక గోదాములు నిర్మించడం జరిగిందని తెలిపారు. దుకాణాల సముదాయాలు ద్వారా పిఎసిఎస్ లకు ఆర్థిక లభ్యత పెరుగుతుందని తెలిపారు. రానున్న వర్షాకాలంలో అర్హులైన రైతులకు. రుణాలు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతు ఆర్థిక అభ్యున్నతిలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో హాజరైన పిఎసిఎస్ చైర్మన్ పాండు, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, గ్రామ మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు హరిప్రసాద్ రెడ్డి, రాజు, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నరసింహారెడ్డి, పాలక మండలి డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఆపన్న హస్తం సీఎంఆర్ఎఫ్

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- 2 లక్షల రూపాయల విలువైన ఎల్ఓసి అందజేత



**పటాన్ చెరు,విశాలభారతి**

ఆపద కాలంలో ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు ఆపన్న హస్తం అందిస్తోందని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ జయలక్ష్మి నగర్ కాలనీకి చెందిన కె. పున్నయ్య గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ నేపథ్యంలో మెరుగైన వైద్య కోసం స్థానిక ఎమ్మెల్యే ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు వైద్యం కోసం మంజూరైన రెండు లక్షల రూపాయల విలువైన ఎల్ఓసి అనుమతి పత్రాన్ని ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా పున్నయ్య కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని తెలిపారు. పూర్తి పారదర్శకతతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజా పాలన అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జగన్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఇందిరకు అనువర్తిత గణితంలో పీహెచ్డీ

**పటాన్ చెరు,విశాలభారతి**



హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని ఎస్. ఇందిర డాక్టరేట్ కు అర్హత సాధించారు. లంబ కోన్ పై ఎంహెచ్డీ నానోఫ్లూయిడ్ ప్రవాహ సమస్యలపై డబుల్ డిఫ్యూజన్ ప్రభావాలు అనే అంశంపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఆమె చేసిన పరిశోధన గణిత నమూనా, నానోఫ్లూయిడ్ డైనమిక్స్ రంగానికి గణనీయమైన కృషిని సూచిస్తోంది. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్. శ్రీనివాస రాజు శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ ఇందిర పాక్షిక అవకలన సమీకరణాలను డైమెన్షనల్ కాని సాధారణ అవకలన సమీకరణాలుగా రూపొందించడం, మార్చడం ద్వారా బలమైన గణన చట్రాలను అభివృద్ధి చేసినట్టు తెలిపారు. షూటింగ్ టెక్నిక్ తో కలిపి నాల్గవఆర్డర్ రంజ్కుట్టా పద్ధతిని ఉపయోగించి వీటిని పరిష్కరించారన్నారు. ఆమె నిశితమైన విశ్లేషణ వేగం, ఉష్ణోగ్రత, ఏకాగ్రత ప్రొఫైల్లను అన్వేషించిందని, మ్యాట్ ల్యాబ్, మేథమెటికా ఉపయోగించి నిర్వహించిన సంఖ్యా అనుకరణల ద్వారా కొత్త అంతర్దృష్టులను అందిస్తోందని తెలియజేశారు. డాక్టర్ ఇందిర సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. డాక్టర్ ఇందిర సాధించిన విజయం, అత్యాధునిక పరిశోధనలను పెంపొందించడానికి, విభాగాలలో నైపుణ్యాన్ని ప్రోత్సహించడానికి గీతం దృఢమైన నిబద్ధతను చాటి చెబుతోందన్నారు.



# బిఆర్ఎస్ నేతల వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

- కాంగ్రెస్ నాయకులు సింగిల్ విండో మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు

**విశాలభారతి, ఎల్కతుర్తి:**

బిఆర్ఎస్ నాయకులు పొన్నం అనూప్ పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని సింగిల్ విండో మాజీ చైర్మన్ కాంగ్రెస్ నాయకులు గోలి రాజేశ్వరరావు అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు గత పది ఏళ్ల కాలంలో మండల కేంద్రంలో ఒక్క ఇల్లు అయిన కట్టించారా అని ఆత్మపరిశీలన చేసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిన్నర కాలంలోనే అనేక అభివృద్ధి సంక్షేమ చూసి ఓర్వలేక బిఆర్ఎస్ నాయకులు అవాకులు చేవాకులు పేలుతున్నారని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం రోజున మంత్రి ఆదేశం మేరకు కాంగ్రెస్ నాయకులు పొన్నం అనూప్ స్టేజ్ పైన వచ్చి చరవాణిలో మంత్రి పొన్నం ప్రభాకర్ సందేశాన్ని ప్రజలకు వినిపించారని తెలిపారు. దీనిని కావాలని రాజకీయం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోడిశాల అర్జున్ గౌడ్, కడారి సురేందర్, కడారి అశోక్, అంబాలరాజు, మాటూరి సారయ్య, అంబాల స్వామి , అంబాల ప్రశాంత్, కోరే పున్నం చందర్,బొంకూరి యాదగిరి లు పాల్గొన్నారు.

## cinema updates



## ఆ రెండిటితో ఫాంలోకి వస్తుందా..?

ఇస్మార్ట్ బ్యూటీ నిధి అగర్వాల్ ఇస్మార్ట్ శంకర్ తో హిట్ అందుకుని క్రేజ్ తెచ్చుకోగా ఆ తర్వాత తెలుగులో వరుస సినిమాలు చేస్తుందని ఊహించగా సడెన్ గా కోలీవుడ్ షిఫ్ట్ అయ్యి షాక్ ఇచ్చింది. గల్లా అశోక్ తో హీరో సినిమా చేసిన నిధి అగర్వల్ ఆ తర్వాత తెలుగులో సినిమాలు చేయలేదు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో హరి హర వీరమల్లు సినిమా చేసిన ఈ అమ్మడు ఆ సినిమా త్వరలో రిలీజ్ కాబోతుంది. అదే కాదు ప్రభాస్ తో రాజా సాబ్ సినిమాలో కూడా నిధి నటిస్తుంది.తెలుగులో దాదాపు కెరీర్ అయిపోయింది అనుకుంటున్న టైం లో ఒకేసారి రెండు భారీ సినిమాలతో రాబోతుంది నిధి అగర్వాల్. వీరమల్లు సినిమా జూన్ 12న రిలీజ్ అనుకున్నారు కానీ మళ్లీ వాయిదా వేశారు. సినిమా ఐతే మరో నెల రోజుల్లో రిలీజ్ అయ్యే ఛాన్స్ ఉంది. ఇక ప్రభాస్ రాజా సాబ్ సినిమాను డిసెంబర్ లో రిలీజ్ ఫిక్స్ చేశారు. మారుతి డైరెక్షన్ లో తెరకెక్కుతున్న రాజా సాబ్ సినిమా థ్రిల్లర్ జోనర్ లో సంథింగ్ స్పెషల్ గా రాబోతుంది. ఈ రెండు సినిమాలు ఒకేసారి రిలీజ్ అవ్వడంతో నిధి అగర్వాల్ మళ్లీ టాలీవుడ్ లో ట్రెండింగ్ టాపిక్ గా మారింది. వీరమల్లు, రాజా సాబ్ రెండు సినిమాలు కూడా వేరు వేరు కథలతో వస్తున్నాయి. వీరమల్లు సినిమా పీరియాడికల్ కథతో ఒక బందిపోటు దొంగ కథతో వస్తుంటే రాజా సాబ్ మాత్రం థ్రిల్లర్ కథతో వస్తుంది. ఈ రెండు సినిమాలు కూడా హిట్టు పడితే మాత్రం నిధి తిరిగి ఫాం లోకి వస్తుందని చెప్పొచ్చు. నిధి లాంటి అందాల భామకు తెలుగులో అవకాశాలు వస్తున్నా కూడా ఆమె కావాలని కాదంటుందని అంటున్నారు. మొన్నటిదాకా తమిళ్ లో బిజీగా ఉంది కాబట్టి తెలుగు సినిమాలు చేయలేదు కానీ ఇప్పుడు అక్కడ కూడా పెద్దగా ఆఫర్లు లేవు కాబట్టి తెలుగులో నిధి అగర్వాల్ బిజీ అయ్యే ఛాన్స్ ఉంటుంది. నిధి తెలుగులో బిజీ అయితే మాత్రం ఆమె ఫ్యాన్స్ కి పండగ అన్నట్టే అని చెప్పొచ్చు. పవన్, ప్రభాస్ లాంటి స్టార్ హీరోల సినిమాల్లో ఒకేసారి ఛాన్స్ అందుకున్న నిధి ఆ సినిమాలు 3, 4 నెలల గ్యాప్ లో రిలీజ్ అవ్వడంతో అమ్మడికి కలిసి వచ్చేలా ఉంది.



## శ్రీలీల కొంటె చూపుల వలపు బాణం

టాలీవుడ్ కోలీవుడ్ బాలీవుడ్ .. పరిశ్రమ ఏదైనా శ్రీలీల కొంటె చూపులకు దాసోహం అనాల్సిందే! అందానికి అందం, ప్రతిభ ఈ అమ్మడి సొంతం. ముఖ్యంగా డ్యాన్సింగ్ క్వీన్ గా ఓ వెలుగు వెలుగుతున్న శ్రీలీలలో గ్లామ్ యాంగిల్ కూడా ఎప్పుడూ యూత్ లో చర్చకొస్తుంది. ఇక ఫ్యాషన్ సెన్స్ లోను ఈ తెలుగమ్మాయి తగ్గేదే లే! అంటోంది. ముంబై, దిల్లీ, కోల్ కతా, బెంగళూరు లాంటి మెట్రో నగరాల నుంచి వచ్చిన చాలా మంది టాప్ మోడల్స్ కి పోటీనిచ్చేంత మ్యాటర్ ఉంది ఈ బ్యూటీలో. గత కొంత కాలంగా శ్రీలీల ఇన్ స్టాలో స్పెషల్ ఫోటోషూట్లతో విరుచుకుపడుతోంది. తాజాగా షేర్ చేసిన ఫోటోషూట్ లో శ్రీలీల సంథింగ్ స్పెషల్ గా కనిపిస్తోంది. సింపుల్ గా నవ్వేస్తూ, హాఫ్ షోల్డర్ ఫ్రాక్‌లో ప్లెజెంట్ గా కనిపిస్తున్న ఈ బ్యూటీ గజిబిజి షూట్ లైఫ్ నుంచి రిలాక్స్ అవుతున్నట్టే కనిపిస్తోంది. ఈ అందాల భామ ప్రస్తుతం అరడజను సినిమాలతో బిజీ బిజీగా ఉంది. జూనియర్స్, మాస్ జాతర, లెనిన్ అనే చిత్రాల్లో నటిస్తోంది. మరోవైపు కార్తీక్ ఆర్యన్ సరసనా ఓ చిత్రంలో శ్రీలీల కథానాయిక. ఇది ఆషిఖీ ఫ్రాంచైజీ నుంచి వస్తున్న సినిమాగా ప్రచారం ఉన్నా, అలాంటిదేమీ లేదని చిత్రబృందం తెలిపింది. పరాశక్తి అనే తమిళ చిత్రంలోను ఈ భామ నటించింది.

## మారుతి ప్రూవ్ చేసుకోవాల్సిన టైమ్..!



డైరెక్టర్ గా 10 సినిమాలు చేసిన మారుతి చిన్న సినిమా నుంచి తన కెరీర్ మొదలు పెట్టడం వల్ల అతనికి మంచి కమాండ్ ఏర్పడింది. ముఖ్యంగా ఆడియన్స్ పల్స్ పట్టేసిన మారుతి కెరీర్ మొదట్లో కాస్త అడల్ట్ డైలాగ్స్ తో సక్సెస్ అందుకున్నా ఆ తర్వాత తన ట్రాక్ ని కామెడీకి షిఫ్ట్ చేసి వరుస హిట్లు అందుకున్నాడు. మారుతి సినిమా అంటే మినిమం గ్యారెంటీ అనేలా చేసుకున్నాడు. ఐతే పక్కా కమర్షియల్ తర్వాత మారుతి 3 ఏళ్లు గ్యాప్ తీసుకుని చేస్తున్న సినిమా రాజా సాబ్.ఇన్నాళ్లు మారుతి డైరెక్షన్ లో చేసిన హీరోలంతా స్టార్సే కానీ రెబల్ స్టార్ లాంటి పాన్ ఇండియా ఇమేజ్ ఉన్న హీరోతో చేయడం ఇదే మొదటిసారి. అందుకే రాజా సాబ్ సినిమా విషయంలో మారుతి కాస్త కంగారుగానే కనిపిస్తున్నాడు. మారుతి రాజా సాబ్ సినిమా షూటింగ్ జరుగుతున్నా అప్డేట్స్ ఇవ్వట్లేదని మారుతిని రెబల్ స్టార్ ఫ్యాన్స్ టార్గెట్ చేశారు. అయినా కూడా మారుతి ఎక్కడ సినిమా అప్డేట్ ఇవ్వలేదు. ఫైనల్ గా ఈ డిసెంబర్ కి రాజా సాబ్ ని రిలీజ్ చేస్తున్నారు. మారుతి ఈ సినిమాను పర్ఫెక్ట్ ప్లానింగ్ తో తెరకెక్కిస్తున్నాడని తెలుస్తుంది. ఇన్నాళ్లు తన మార్క్ ఎంటర్టైనర్ సినిమాలతో అలరించిన మారుతి రాజా సాబ్ తో పాన్ ఇండియా అటెంప్ట్ చేస్తున్నాడు. ఈ సినిమాతో తన టాలెంట్ ప్రూవ్ చేసుకోవాల్సిన అవసరం ఉంది. సో తప్పకుండా మారుతి రాజా సాబ్ తో హిట్టు కొట్టాల్సిందే అని రెబల్ ఫ్యాన్స్ అంటున్నారు. రాజా సాబ్ లో ప్రభాస్ సరసన మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. సినిమాకు థమన్ మ్యూజిక్ అందిస్తుండగా ఫ్యాన్స్ కి ఈ సినిమా సూపర్ ట్రీట్ ఇస్తుందని అంటున్నారు. ఈ సినిమా హిట్టు పడితే తెలుగు దర్శకుల్లో పాన్ ఇండియా ఇమేజ్ తెచ్చుకున్న వారిలో మారుతి కూడా చేరతాడు. రాజా సాబ్ తర్వాత మారుతి చేసే సినిమాల మీద కూడా ఆ ఇంపాక్ట్ ఉంటుందని చెప్పొచ్చు. రాజా సాబ్ తో ప్రూవ్ చేసుకోవాల్సిన టైం వచ్చింది కాబట్టి మారుతి తన మార్క్ తో నేషనల్ లెవెల్ ఆడియన్స్ ని అలరిస్తే తప్పకుండా తన కెరీర్ కి కూడా ఈ సినిమా పెద్ద బూస్టింగ్ ఇస్తుందని చెప్పొచ్చు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.